TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక




మంగళవారం ఫిబ్రవరి 3, 2026 | సంపుటి :01 | సంచిక :18 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## భారత్‌పై మస్క్ పోస్ట్..

### రాహుల్ గాంధీకి చురకలు





ప్రపంచ వృద్ధికి భారత్ చోదకశక్తిగా ఉందంటూ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ పెట్టిన పోస్ట్‌పై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. ప్రపంచ జీడీపీ వృద్ధి రేటులో భారత్.. అమెరికా కంటే ముందున్నట్లు మస్క్ షేర్ చేసిన గణాంకాలను ఆమె ఉదహరించారు. ప్రపంచ జీడీపీ వృద్ధి రేటులో చైనా 26 శాతం వాటాను అందిస్తుండగా.. భారత్ 17 శాతం వాటాను, అమెరికా 9.9 శాతం వాటాను కలిగిఉందన్నారు. 43 శాతం వృద్ధి రేటు చైనా, ఇండియా ఆర్థిక వ్యవస్థల నుంచే వస్తోందని పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుందనడానికి ఇదో చక్కటి ఉదాహరణ అని వివరించారు. 2లో..

## 'చీర'పై చర్చ..

### ఇదే ప్రశ్న వారినెందుకు అడగరు?: నిర్మలా సీతారామన్




ఏటా బడ్జెట్ వేళ ఆర్థిక కేటాయింపుల పైనే కాకుండా.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ధరించే చీరల పైనా అందరి దృష్టి ఉంటుంది. దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా ఆమె ఎంచుకునే చీరల పైనా చర్చలు జరుగుతాయి. ప్రతి ఏడాది బడ్జెట్ సమయంలో తన చీరలపై జరుగుతోన్న చర్చలపై ఆర్థికమంత్రి అసహనం వ్యక్తంచేశారు. ప్రతి సంవత్సరం బడ్జెట్ రోజు నేను ఏం ధరించబోతున్నాననే ప్రశ్నలు తనకు ఒత్తిడిగా మారుతున్నాయన్నారు. 'ఎందుకు ఇలా ప్రశ్నలతో వేధిస్తున్నారు? ఒకవేళ బడ్జెట్ ప్రవేశపెట్టేది పురుష మంత్రులైతే వారిని కూడా ఇలాగే వారి దుస్తుల గురించి అడిగేవారా? నేను ధరించే చీరను కూడా బడ్జెట్‌లో ఒక అంశంలా మార్చేస్తున్నారు' అంటూ సీతారామన్ అసహనం వ్యక్తంచేశారు. 2లో..

## సిల్వర్ ఈటీఎఫ్‌ల్లో అదే సీన్.. మరో 19% పతనం

సిల్వర్ ఈటీఎఫ్‌ల పతనం కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ధర భారీగా పతనం అయిన నేపథ్యంలో ఆ ప్రభావం వెండి ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల మీద కూడా పడింది. 2లో..




## ఎన్టీఆర్ జిల్లాలో హనీట్రాప్.. మహిళ అరెస్టు



తిరువూరు: ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో ఓ వ్యక్తిని హనీట్రాప్ మాయలో పడేసి మోసం చేసిన మహిళను పోలీసులు అరెస్టు చేశారు. తంగెళ్లబీడుకు చెందిన కనపర్తి రేణుక అనే మహిళ అమ్మాయిల ఫొటోలు చూపించి హనీట్రాప్‌కు పాల్పడుతోంది. ఈ క్రమంలోనే మాధవరావు అనే వ్యక్తిని పిలిచి ఉంగరం, రూ.5వేలు లాక్కుంది. అత్యాచారం కేసు పెడతానని బెదిరించి మరో రూ.2లక్షలు డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు తిరువూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు మోసం చేసిన రేణుకతో పాటు మరో వ్యక్తిని అరెస్టు చేశారు.

## పట్టణాల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి

- బిఆర్ఎస్‌ను ఓడిస్తేనే అభివృద్ధి సాధ్యం
- బిజెపికి 8మంది ఎంపిలున్నా రాష్ట్రానికి శూన్యం
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపు
- జయశంకర్



వివరాలు 2 లో..

## అడ్డంగా సంపాదించి.. అధికార దుర్వినియోగం చేసి



- వేలకోట్లు కూడాబెడితే ప్రశ్నించవద్దా
- బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్
- రావినారాయణరెడ్డి లాంటి నేతలు అరుదని కితాబు

తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించి, అక్రమంగా సంపాదించిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకెలా వచ్చాయి..? బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారు. నేరాలు చేస్తాం.. ప్రశ్నించవద్దని మీరెలా అంటారు? అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా విచారణ తప్పదని సీఎం స్పష్టం చేశారు. రావినారాయణ రెడ్డి స్మారక కార్యక్రమంలో సిఎం మాట్లాడారు. రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పనిచేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

వివరాలు 2 లో..

## ప్రభుత్వ నిర్ణయాలతో ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు: మంత్రి పొంగులేటి



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఒక్కో ఇటుక పేర్చుకుంటూ సంక్షోభం నుంచి గట్టెక్కుతూ.. అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం.. ప్రజల జీవితాలలో స్పష్టమైన మార్పునకు నాంది పలుకుతోందని చెప్పారు. వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఉపాధి కల్పన ఇలా అన్ని రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలుపుతున్నాయన్నారు. సోమవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఆధునీకరించిన సమాచార పౌరసంబంధాల శాఖ వెబ్‌సైట్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ మార్పులను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో ప్రజా సంబంధాల శాఖ పాత్ర అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకొని ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు వేగవంతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సమాచార శాఖ అధికారులకు మంత్రి సూచించారు.

## అన్నింటికీ నేనే మాట్లాడాలా..? జనసేన నేతలపై పవన్ ఆగ్రహం

మంగళగిరి: జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో నిర్వహించిన జనసేన కార్యవర్గ సమావేశంలో పవన్ మాట్లాడారు. కల్తీ లడ్డూ వ్యవహారంపై పార్టీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. "లడ్డూ వ్యవహారంలో వైకాపా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎందుకు తిప్పికొట్టడం లేదు? అన్నింటికీ నేనే మాట్లాడితే ఎమ్మెల్యేలు, మంత్రులు ఉన్నది ఎందుకు..? వైకాపా నేతల ట్రాప్‌లో చిక్కుకోవద్దు. మీపై, మీ కుటుంబ సభ్యులపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారు.. జాగ్రత్త! జనసేన నేతలు మాత్రం సిద్ధాంతపరంగా, సబ్జెక్ట్ పరంగానే మాట్లాడాలి. విమర్శలకు విషయంతోనే సమాధానం చెబుదాం. మహిళల విషయంలో పార్టీ శ్రేణులు మరింత జాగ్రత్తగా ఉండాలి. మహిళలకు మీ చేయి తగిలినా రేప్ చేశారని వైకాపా నేతలు ప్రచారం చేస్తారు" అని పవన్ అన్నారు. 2లో..



## బడ్జెట్‌పై వైకాపా నేతలకు కనీస అవగాహన లేదు: భాజపా ఎంపీ పురందేశ్వరి

దిల్లీ: బడ్జెట్‌పై కనీసం అవగాహన లేనివారే విమర్శలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ భాజపా ఎంపీలు పురందేశ్వరి, సీఎం రమేశ్ ఆక్షేపించారు. దిల్లీలో బడ్జెట్‌పై కేంద్రమంత్రి శ్రీనివాస వర్మతో కలిసి ఎంపీలు మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌పై వైకాపా సహా విపక్షాల ఆరోపణలను ఖండించారు. బడ్జెట్‌తో ఏపీకి కలిగే ప్రయోజనాలను వివరించారు. "ప్రతిపక్ష నేతలు బడ్జెట్‌ను సరిగ్గా అర్థం చేసుకోలేదు. పోలవరానికి రూ. 3,300 కోట్లకుపైగా నిధులను కేంద్రం కేటాయించింది. అమరావతిలో మౌలిక వసతుల కోసం రూ.400 కోట్లు ఇవ్వనుంది. 15వ ఆర్థిక సంఘం రికమెండేషన్‌ను కొనసాగిస్తూ రూ. 63 వేల కోట్ల ప్రయోజనాలు రానున్నాయి. 16వ ఆర్థిక సంఘం గ్రాంట్ ప్రకారం రూ.1.04 లక్షల కోట్ల రికమెండేషన్‌ను స్వీకరిస్తున్నట్లు బడ్జెట్‌లో ఉంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని స్థానిక సంస్థల్లో రోడ్ల నిర్మాణం, 2లో..



## తెలుగు రాష్ట్రాల్లో పులి సంచారం కలకలం

- కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ప్రచారం
- తొర్రేడులో పులిజాడతో ప్రజల భయాందోళన
- అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారుల హెచ్చరిక
- పులిని పట్టుకునేందుకు బోను, సిసి కెమెరాల ఏర్పాటు



రాజమహేంద్రవరం మండలంలోని తొర్రేడులో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. పెద్దపులి దాడిలో మృతి చెందిన రెండు ఆవులు, దూడ కళేబరాలను వారు గుర్తించారు. పెద్దపులిని పట్టుకునేందుకు తొర్రేడు తోటల్లో పులిబోను, ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు. 2లో..

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం ఫిబ్రవరి 3, 2026

# సంపాదకీయం

## నీకు ఎవరూ లేరు, ఇక భయం లేదు!

విరామ చిహ్నాలను తన్నిపారేసి, అవునూ కాదని నానుస్తూ, దీర్ఘంగా అర్థరాహిత్యాన్ని మోస్తూ పాకుతున్న వెయ్యి కాళ్ళ కీటకాల్లా కనపడతాయి కాఫ్కా వాక్యాలు (కానీ ఏ ఒక్క అక్షరమూ నిరర్థకం కాదు). పదం పక్కన పదాన్ని దీక్షగా కూర్చోపెట్టి, పాఠకుడి చుట్టూతానే వాడి ఆజన్మాంత కారాగారవాసాన్ని కడుతూ, వాణ్ణి ముట్టడించేందుకు పటిష్టంగా నిర్మాణమవుతున్న కోటలు అనిపిస్తాయి కాఫ్కా కథలు.

తన అస్తిత్వం బందీ కాబడిందని గ్రహించటం మానేసిన మనిషి ఇష్టంగా ఇరుక్కుపోయి, సంతోషంగా ఇబ్బందిని అనుభవిస్తూ వస్తున్న శిక్షాగృహాల నమూనాలు కూడా ఆ కథలు. ఆ శిక్షాగృహాల గోడలను పగులగొట్టుకోవటానికి ఉపయోగపడే పదునైన గొడ్డళ్ళు కూడా ఆ కథలే. కాఫ్కా రచనలు పాఠకులను ఈ భూమ్మీంచి కాస్త ఎత్తులో ఉపరిభ్రమణం చేయిస్తూ మానవ జీవిత అస్తిత్వాన్ని, దాని నుండి విడివడి, కొంచెం పైనుండి గమనించేట్టు చేస్తాయి. "అదిగో! అది నీ బందీఖానా. నీవు అక్కడ బ్రతకవలసిందే, పై అప్పీలు చేసుకునే వీలు కూడా నీకు లేదనే తీర్పు ఇచ్చేశారు" అనే హెచ్చరికా చేస్తాయి. అయితే ఆ శిక్షను మోసుకుని ఇక్కడకు వచ్చిపడ్డ మనిషి ఏం చెయ్యాలి? మామూలుగా ఏం చేస్తుంటాడుట? తనకు విధించిన తీర్పును ఎదిరించే ప్రయత్నంలో రకరకాల వాదనలు చేస్తూ (ఏ "వాదమై"నా వీగిపోయేదే), తన వాదమే తన అస్తిత్వం అని చెప్పుకుంటుంటాడు.

'మెటమార్ఫసిస్' కథలో గ్రెగర్ సంసా యాంత్రిక జీవితంతో విసిగి, మానవుడిగా తన ఉనికి అర్థరహితం కాకూడదనుకున్న మెలకువ తెచ్చుకున్న కీటకంగా మేలుకుంటాడు. 'ద జడ్జిమెంట్' అనే కథలో జార్జ్ తన 'ఖశ్రీఱవఅఖఅశీఅ వేదన'కు మందుగా పని చేసేది వివాహమా, రచనా వ్యాసంగమా అనే సందిగ్ధతలో తలమునకలవుతుంటే, తండ్రి "ఏట్లో దూకిచావు" అనే తీర్పు ఇస్తాడు. 'ద ట్రయల్' నవలలో జోసెఫ్ కె. సాదాసీదా బ్యాంకు ఉద్యోగిగా గానుగ ఎద్దులా తలవంచి బతికేస్తుంటే చెయ్యని పాపానికి ఒకరోజు పొద్దున్నే కోర్టు మనుషులొచ్చి "నిన్ను అరెస్ట్ చేస్తున్నాం" అంటారు. 'ద కాసల్' నవలలో ఖ. మానవసంచారం, ఎటువంటి ఆఫీస్, ఏ పై అధికారీ లేని ఊరుకు లాండ్ సర్వేయరుగా బదిలీ చేయబడతాడు. ఇలా కాఫ్కా పాత్రలకు శిక్షలు పడుతుంటాయి, కానీ వారి నేరం ఏమిటన్నది వారికి ఎవరూ చెప్పరు. న్యాయం కోరుతూ ఎటు పోవాలో ఎవర్ని కలవాలో తెలియదు. అసలు న్యాయస్థానం ఎక్కడుందో దానికి ప్రవేశం ఎలానో తెలీక గిజగిజలాడతారు.

కాఫ్కా సున్నితమైన మనసు మీద ప్రతి ప్రభావమూ అత్యంత గాఢంగా పడేది. తీవ్ర మనస్తత్వ చింతన చేసేవాడు కాబట్టి తనను తాను ఏ పక్షపాతం లేకుండా విశ్లేషణ చేసుకునేవాడు. ఈ కారణంతోనే నిజజీవితంలోని సంఘటనలను, వ్యక్తులను కాఫ్కా ఉన్నదానికంటే చాలా తీక్షణంగా కథల్లో చిత్రించాడు.

పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాను అని కాఫ్కా చెప్పినపుడు, "ఆ పిల్ల కుచ్చుల జాకెట్ ఏదో వేసు కొని ఉంటుంది, ఆ యూదు ఆడవాళ్ళ వేషాలివన్నీ. నీవు వెంటనే పడిపోయి ఆ పిల్లతో పెళ్లి అనేస్తున్నావు" అన్న తండ్రి మాట, 'ద జడ్జిమెంట్' కథలో "ఏట్లో మునిగి చావు" అయింది. కఠినుడైన కథలోని తండ్రి నిజానికి కాఫ్కా స్వంత అంతరంగమే. వాస్తవ జీవితంలోని ప్రేరకాలను "ఇవి అసంబద్ధం" అనిపించే తీవ్రతతో రచనలోకి తేవడమే కాఫ్కా క్రాఫ్ట్. ఆ ప్రేరకాల ప్రభావాన్ని పెను బూతద్దంలో చూపిస్తూ భయోపేతంగా నిలబెడుతూనే, మరోవైపు ఇది కేవలం పీడకల అని రద్దు చేయడం కాఫ్కా కళ. అతని కథల్లోని వివిధ పాత్రలన్నీ తన అంతఃచేతనలోంచి వచ్చినవే. నేరభావన, తిరగబడాలనే తత్త్వం -- మనిషి అంతఃకరణ అనే నాణానికి ఇరుముఖాలుగా చూపిస్తాడు. "నేను ఏ పాపం ఎరుగను అని ఎప్పుడూ అనుకోకు", "దేవుడి చికాకుకు రూపాలం మనం, మనకు నిష్కృతి లేదు", ఈ రెండూ కాఫ్కా వాక్యాలే.

సగటు మనిషికి న్యాయం ఎంత అలభ్యమో 'బిఫోర్ ద లా' అనే కాఫ్కా స్కెచ్‌లో ఉంది. న్యాయగృహం ఎదుట ఒక కాపలావాడు నిల్చునుంటాడు. ఒక మనిషి అక్కడకు వచ్చి నన్ను లోపలికి వెళ్ళనివ్వు అంటాడు. ద్వారపాలకుడు "ఇప్పుడు కాదు" అంటాడు.

"తర్వాత పోవచ్చా నేను?"

"బహుశా!"

అలా ఏళ్ళతరబడి పదే పదే ద్వారపాలకుడిని "నేను లోపలకు పోవచ్చా? పోవచ్చా?" అని అడుగుతునే ఆ పాత్రకు వార్థక్యం, అంతిమ ఘడియలు వచ్చేస్తాయి. చివరకు చుట్టూ చీకటి పడిపోయింది అని మూసి ఉన్న ఆ ద్వారపు సందులోంచి ఇవతలకి కనపడుతున్న వెలుగు వల్ల తెలుస్తుంది. వంగిపోయి క్షీణించిన ఆ మనిషి కాపలావాడిని అడుగుతాడు, "ఇక్కడ లోపలికి అనుమతి అడుగుతూ నేను తప్ప ఇంకెవరూ ఎందుకు రాలేదు?" అని. ఈ ముసలోడు మరో అరక్షణంలో ఎలాగూ చనిపోతాడని దయతలచి ఆ కాపలావాడు, "ఈ ద్వారం ఉన్నది కేవలం నీకోసం మాత్రమే, మరెవరూ ఇక్కడకు వచ్చే అవకాశం లేదు, కానీ నీవు ఈ తలుపులు దాటే వీలు లేదు, నిన్ను అనుమతించే అధికారం నాకూ లేదు," అని ఆ ముసలి చెవిటి చెవిలో గట్టిగా అరిచి చెప్తాడు.

ఆ కనపడే ద్వారం దాటగలిగితే తమకు న్యాయమూ, పరమ స్వేచ్ఛారూపమైన అస్తిత్వమూ దొరుకుతాయని కాఫ్కా పాత్రల నమ్మకం. కానీ లోపలకు పోయే అనుమతి వాళ్ళకు ఎప్పటికీ దొరకదనీ తెలిసిన నిస్సహాయులు వారు. షోపెన్‌హోవర్ ద్వారా కాఫ్కా పైన ఉపనిషత్తుల ప్రభావం ఉండే అవకాశం లేకపోలేదు. అతని డైరీలు ఉత్తరాల్లో అందుకు ఆధారముంది. జిజ్ఞాసువుగా ఎంత దూరం వెళ్ళగలడో వెళ్ళాడు. క్రిస్టియానిటీ అయినా జుడెయిసమ్ అయినా ఉపనిషత్తులైనా ఏం చెబుతున్నాయో విన్నాడు, అంతవరకే. అవి ఉన్నది అని చెప్పిన ఆ పరమసత్యాన్ని చూచానని ఎక్కడా అబద్ధం చెప్పలేదు. 'ఈ జీవితం ఏమిటి?' అనే సత్యాన్వేషణ చేయవలసిందే మనిషి, కానీ కడపటికి ఒక ఆవలి ఒడ్డో, ఒక సత్యమో, ఒక వెలుగో మనిషిని తన ఒడిలోకి ప్రేమగా తీసుకుంటుంది అని రూఢీగా చెప్పలేరెవరూ, ఇంతవరకూ చెప్పలేదు ఎవరూ, నాకూ తెలియలేదు చివరివరకూ అని ఒప్పుకున్న నిజాయితీ ఉన్న తాత్త్వికుడు కాఫ్కా. "అవతలకు మార్గం ఉంది, కానీ అక్కడ గమ్యం లేదు" కాఫ్కా వాక్యం. పోనీ, ఇక్కడ చుట్టూ చూస్తే కనపడినమేరా ఒక నిరంకుశ, వివేకరహిత, హాస్యాస్పద, నిరర్థక వ్యవస్థ నడుస్తుంటుంది అన్ని రంగాలలో (రాజకీయ,

## బడ్జెట్‌పై వైకాపా నేతలకు కనీస అవగాహన లేదు: భాజపా ఎంపీ పురందేశ్వరి

మొదటిపేజీ తరువాయి

మౌలిక సదుపాయల కోసం నిధులు వస్తాయి" అని పురందేశ్వరి తెలిపారు.

"బడ్జెట్ గురించి వైకాపా నేతలకు ఏం తెలియదు. అధికారంలో ఉన్నప్పుడు దాచుకోవడం, దోచుకోవడమే వారికి తెలుసు. కూటమి ప్రభుత్వం ఎలా ముందుకెళ్తుందో ప్రజలకు తెలుసు. ఈ బడ్జెట్ ద్వారా రాష్ట్రానికి చాలా ప్రయోజనాలు రానున్నాయి. టెక్నాలజీ, గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుల ప్రయోజనాల్లో ఎక్కువగా ఏపీకే కలగనున్నాయి." అని సీఎం రమేశ్ తెలిపారు.

వాస్తవాలు పరిశీలించాలి: కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ

"బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధాన్యత దక్కింది. ఏప్రిల్ 1 నుంచి వీబీజీ రామ్‌జీ పథకం అమల్లోకి రానుంది. దీనికి భారీగా నిధులు కేటాయించారు. వాస్తవాలను పట్టించుకోకుండా వక్రీకరించడం సరికాదు" అని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ అన్నారు.

## సిల్వర్ ఈటీఎఫ్‌ల్లో అదే సీన్.. మరో 19% పతనం

మొదటిపేజీ తరువాయి

సిల్వర్ ఈటీఎఫ్‌ల పతనం కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ధర భారీగా పతనం అయిన నేపథ్యంలో ఆ ప్రభావం వెండి ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల మీద కూడా పడింది. శుక్రవారం 20 శాతం వరకు పతనం కాగా.. సోమవారం మరో 19 శాతం మేర పతనం అయ్యాయి. రిటైల్ ఇన్వెస్టర్లకు ఇటీవల కాసుల వర్షం కురిపించిన సిల్వర్ ఈటీఎఫ్‌లు పడిపోవడంతో మదుపర్లు ఆందోళన చెందుతున్నారు.దేశీయ మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో కిలో వెండి మార్చి కాంట్రాక్టు ధర రూ.2.27 లక్షల వద్ద కొనసాగుతోంది. గురువారం ఇది రూ.4,20,048 వద్ద జీవన కాల గరిష్ఠాన్ని నమోదు చేసింది. గరిష్ఠాలతో పోలిస్తే కిలో వెండి విలువ దాదాపు రూ.2 లక్షల మేర పతనం అయ్యింది. దీంతో సిల్వర్ ఈటీఎఫ్‌లు క్షీణించాయి.

గుడ్‌న్యూస్.. మరింత పడిన బంగారం, వెండి ధరలు

టాటా సిల్వర్ ఈటీఎఫ్ 19.15 శాతం, ఎస్‌బీఐ సిల్వర్ ఈటీఎఫ్ 14.98, ఆదిత్య బిర్లా న్ లైఫ్ ఈటీఎఫ్ 14.6 శాతం చొప్పున పతనం అయ్యాయి. గ్రో సిల్వర్ ఈటీఎఫ్ 16.17 శాతం, జెరోదా సిల్వర్ ఈటీఎఫ్ 15.41 శాతం, నిప్పాన్ ఇండియా సిల్వర్ ఈటీఎఫ్ 15.69, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ సిల్వర్ ఈటీఎఫ్ 14.05 శాతం, కోటక్ సిల్వర్ ఈటీఎఫ్ 17.38 శాతం, హెచ్‌డీఎఫ్‌సీ సిల్వర్ ఈటీఎఫ్ 16.65 శాతం, మోతీలాల్ ఓస్వాల్ సిల్వర్ ఈటీఎఫ్ 16.02 చొప్పున పతనం అయ్యాయి. డాలర్ విలువ పెరగడం, ట్రెజరీ బాండ్లపై రాబడి పెరగడం.. అదే సమయంలో మదుపర్ల లాభాల స్వీకరణతో వెండి ధరలు క్షీణిస్తున్నాయి.

## అడ్డంగా సంపాదించి.. అధికార దుర్వినియోగం చేసి

మొదటిపేజీ తరువాయి

అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాటం చేశారు. నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై పోరాడారు. 500 ఎకరాల భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారు. స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుంది. ప్రజల తిరుగుబాటు సాయుధ పోరాటంగా మారుతుందని ఆయన చాటి చెప్పారు. 60 ఏళ్లు వచ్చేసరికి రాజకీయ పదవీ విరమణ చేసిన గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి. ప్రజల నుంచి తిరస్కారం పొందినా.. నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదు. రావి నారాయణ రెడ్డి నేషనల్ అవార్డు పొందడం ఎంతో గొప్పదిగా భావిస్తానని అవార్డు గ్రహీత జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. రావి నారాయణ రెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి అని కొనియాడారు. సొంత ఆస్తులను ప్రజలకు పంచిన మహానుభావుడని ప్రశంసించారు.

## రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు పన్నుతోందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. అధికారం కోల్పోయామనే అసహనంతోనే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని.. అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో సీఎం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై వైకాపా పుట్టింది. ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదని చంద్రబాబు అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది. రాష్ట్ర ప్రజలంతా ఆ పార్టీని చీదరించుకుంటున్నారు. చేసిన పాపాలను దారిమళ్లించాలనేది వైకాపా కుట్ర. పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా. అది వైకాపా నేతలకు నచ్చడం లేదు. అందుకే అడ్డుకునేందుకు కుట్రలకు పాల్పడుతున్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతాం. తెదేపా కార్యకర్తలు సంయమనం పాటించేలా మంత్రులు, నేతలు బాధ్యత తీసుకోవాలి. కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వైకాపా ట్రాప్‌లో పడొద్దు. అలా జరగకుండా పార్టీ నేతలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇకపోతే రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న తాజా పరిణామాలు, శాంతిభద్రతల అంశం, పాలనలో మార్పులు వంటి విషయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన తాజా ట్వీట్ చర్చకు దారితీసింది. వైసీపీపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.రాష్ట్ర పునర్నిర్మాణాన్ని జీర్ణించుకోలేక వైసీపీలో ఫ్రస్టేషన్ పెరిగిందని చంద్రబాబు విమర్శించారు. ఞాజకీయాలను నేరమయం చేయడమే వైసీపీ సిద్ధాంతమని, వారి పాలనలో చట్టవిరుద్ధ పాలనకు అనేక ఉదాహరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జగన్ హయాంలో చట్టాన్ని పక్కనపెట్టి, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన అనేక అక్రమాలు, చట్టవిరుద్ధ చర్యలే దీనికి నిదర్శనమని ప్రస్తావించారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ జగన్ పాలన కొనసాగిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబు తన ట్వీట్‌లో రూల్ ఆఫ్ లా గురించి ప్రధానంగా ప్రస్తావించారు. 2024 తర్వాతే రాష్ట్రంలో నిజమైన చట్టపాలన అమలవుతోందని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో చట్టం పేరుకే ఉండేదని అధికారమే అన్నింటికీ ఆధారంగా మారిందని విమర్శించారు. ప్రజలకు న్యాయం అందాలంటే రాజ్యాంగమే సుప్రీమ్‌గా ఉండాలని, అదే తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే అధికారం ఎవరికీ లేదని, అది ఏ పార్టీకి చెందిన వారైనా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో శాంతిభద్రతలు మెరుగుపడ్డాయని చంద్రబాబు అభివర్ణించారు. గతంలో క్షీణించిన శాంతిభద్రతల పరిస్థితిని పునరుద్ధరించామన్నారు. ప్రజల భద్రత, ప్రశాంత వాతావరణం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ఉద్ఘాటించారు. శాంతిభద్రతలను ఉల్లంఘించే ప్రయత్నాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని కూడా ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో జరుగుతున్న పునర్నిర్మాణ పక్రియను చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని సీఎం విమర్శించారు. వారు విధ్వంసం చేసిన వ్యవస్థలను మళ్లీ నిర్మిస్తున్న తీరును చూసి అసహనంతో దూషణలకు దిగుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు సేవ చేయడం, వారికి సాధికారిత కల్పించడమే తమ ప్రభుత్వ సిద్ధాంతమని స్పష్టం చేశారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ప్రభుత్వంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. ప్రజలకు సేవ చేయటం, వారికి సాధికారిత కల్పించటమే తమ ప్రభుత్వ సిద్ధాంతమని తెలిపారు. పాలనలో పారదర్శకత, చట్టబద్ధత, బాధ్యతాయుత పాలన తమ లక్ష్యాలని స్పష్టం చేశారు. వైసీపీ నిజ స్వరూపం ఒక్కొక్కటిగా బయటపడుతుండటంతోనే ఆ పార్టీ నాయకులు అసహనంతో వ్యవహరిస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌పై మస్క్ పోస్ట్..

మొదటిపేజీ తరువాయి

ఓవైపు భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుంటే ప్రతిపక్ష నేతలు మాత్రం దేశ ఆర్థిక పరిస్థితులపై విదేశాల్లో తప్పుడు ప్రచారాలు, ప్రకటనలు చేస్తున్నారని నిర్మలా సీతారామన్ రాహుల్ గాంధీని దుయ్యబట్టారు. త్వరలో చైనాను కూడా దాటి మరింత ముందుకువెళ్లడానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

**భారత్‌ను తక్కువ చేసి.. మాట్లాడొద్దు: కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు**

విదేశీ పర్యటనల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్‌ను కించపరిచేలా మాట్లాడతారని.. అది ఏమాత్రం సరైన చర్య కాదని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రతిపక్ష నేతకు చురకలు అంటించారు. భారత్‌ది మృత ఆర్థిక వ్యవస్థ అని గతంలో రాహుల్ చేసిన విమర్శలను ఆయన ప్రస్తావించారు. తాను సాధారణంగా విదేశీయులు చేసే పోస్టులపై స్పందించనని.. కానీ ఓ బాధ్యత గల పౌరుడి స్థానంలో ఉండి.. దేశాన్ని ఇతరుల ముందు తక్కువ చేసి మాట్లాడొద్దని రాహుల్‌కు తెలిపేందుకే మస్క్ పోస్టుపై స్పందిస్తున్నట్లు తెలిపారు.

## 'చీర'పై చర్చ.. ఇదే ప్రశ్న వారినెందుకు అడగరు?: నిర్మలా సీతారామన్

మొదటిపేజీ తరువాయి

బడ్జెట్‌లో ఉన్న అంశాలు ఏమిటి అనే విషయాలను తెలుసుకోవడంపై ప్రజలు దృష్టి పెట్టాలని.. తన చీరలపై కాదని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. ఇటువంటి అనవసర విషయాల గురించి ఆలోచించడం వల్ల ముఖ్యమైన విషయాలపై పట్టు కోల్పోతామన్నారు. కాగా ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ వేళ ఆమె కాంచీపురం చీరలో కన్పించారు. బంగారు, కాఫీ వర్ణం అంచుతో ఉన్న మెజెంటా రంగు చీర, గోల్డెన్ కలర్ బ్లౌజ్, శాలువాతో కన్పించారు. అది తమిళనాడు నేపథ్యం ఉన్న చీర. కొన్ని నెలల్లో ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ.. ఆమె కాంచీపురం చీరను ఎంచుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీనిపై నెట్టింట చర్చ జరుగుతోన్న సమయంలో నిర్మలా సీతారామన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## పట్టణాల్లో కాంగ్రెస్‌నే గెలపించండి

మొదటిపేజీ తరువాయి

రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమీ లేదని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. పట్టణ ప్రజలకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ బాధ్యతలను నిర్వహిస్తూ, పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు , సంక్షేమ పథకాల అమలుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వివరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తామని, మున్సిపాలిటీలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను సాధించడంలో వారు పూర్తిగా విఫలమయ్యారని శ్రీధర్ బాబు విమర్శించారు. ఇంతమంది ఎంపీలు ఉండి కూడా నిధులు రాకపోవడం బాధాకరమని, ఇది రాష్ట్ర ప్రజలకు జరిగిన అవమానమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందని, పూర్తిగా నిరాశజనకంగా ఉందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర విభజన జరిగి ఇన్నేళ్లవుతున్నా, విభజన చట్టంలోని 42 కీలక అంశాలు నేటికీ పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉండటం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ సమావేశాల్లోనైనా ఆ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆశించామని, కానీ కేంద్రం మళ్ళీ మొండిచేయి చూపిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కేంద్రం వెంటనే స్పందించి విభజన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రతిష్టాత్మక సంస్థల విషయంలో కేంద్రం అనుసరిస్తున్న తీరును శ్రీధర్ బాబు ఎండగట్టారు. తెలంగాణకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఐఐఎం వంటి ఉన్నత విద్యాసంస్థ వస్తుందని రాష్ట్రం ఎంతో ఆశగా ఎదురుచూసిందని, కానీ బ్జడెట్‌లో దాని ఊసే లేకపోవడం దారుణమన్నారు. అలాగే హైదరాబాద్ నగరవాసుల చిరకాల స్వప్నమైన మెట్రో ఫేజ్-2 విస్తరణకు నిధులు కేటాయిస్తారని ఆశించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. విద్యా రంగంలో కేంద్రీయ , నవోదయ విద్యాలయాల కేటాయింపులో కూడా రాష్ట్రానికి మొండిచేయి ఎదురైందని విమర్శించారు. ఐటి , పారిశ్రామిక రంగంలో కీలకమైన సెమీ కండక్టర్ చిప్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలను తెలంగాణకు కేటాయించడంలో కేంద్రం పక్షపాత ధోరణి ప్రదర్శిస్తోందని, గతంలోనూ ఇదే జరిగిందని ఆయన గుర్తు చేశారు. అయితే, తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న లైఫ్ సైన్సెస్ , ఫార్మా పాలసీలను కేంద్ర ప్రభుత్వం ఆదర్శంగా తీసుకోవడం మన పాలనకు నిదర్శనమని చెప్పారు. అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని, కేంద్రం కూడా తన బాధ్యతను గుర్తించి సంక్షేమ కార్యక్రమాలకు నిధులు విడుదల చేయాలని కోరారు.

## తెలుగు రాష్ట్రాల్లో పులి సంచారం కలకలం

మొదటిపేజీ తరువాయి



రాజమహేంద్రవరం రూరల్, కోరుకొండ, సీతానగరం మండలాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు డీఈవో సోమవారం సెలవు ప్రకటించారు. పోలవరం జిల్లా దేవీపట్నం మండలంలోని ప్రజల్ని, పర్యాటకుల్ని అధికారులు అప్రమత్తం చేశారు. ఛత్తీస్‌గఢ్ నుంచి రెండు పెద్ద పులులు జనారణ్యంలోకి వచ్చినట్టు అటవీ అధికారులు భావిస్తున్నారు. అయితే రెండు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద పులుల సంచారం కలకలం రేపుతున్నాయి. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పులుల సంచారం ఎక్కువైపోయింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలనుంచి తెలుగు రాష్ట్రాల్లోకి వచ్చిన పులులు అలజడి సృష్టిస్తున్నాయి. మొన్నటి వరకు ఏలూరు జిల్లా ఏజెన్సీని వణికించిన పెద్దపులి ఇప్పుడు తూర్పు గోదావరిలోకి ప్రవేశించింది. నిన్న రాజమహేంద్రవరం రూరల్ తొర్రేడులో పశువులపై దాడి చేసి చంపేసింది. పులి దాడిపై స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు మీడియా సమావేశం నిర్వహిస్తుండగా.. వారి వెనకాలే పులి కనిపించింది. పులి సంచారం నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ మేరకు

రాజమండ్రి రూరల్, కోరుకుంట్ల, సీతానగరం మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. పిల్లల్ని బయటకు వెళ్లినీయకుండా జాగ్రత్త తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించింది. ఇక నెల్లూరు జిల్లా దత్తలూరు మండలం నందిపాడులోనూ పెద్దపులి కలకలం సృష్టిస్తోంది. రేమానుకుంట వద్ద స్థానికులకు పెద్దపులి కనిపించింది. దీంతో ఉదయగిరి పరిసర ప్రాంతాలవారు భయాందోళనలో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పెద్దపులి సంచారం.. జనాలతో పాటు ఫారెస్ట్ అధికారుల కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. 15 రోజులుగా ఫారెస్ట్ అధికారులు పెద్దపులిని పట్టుకోవటానికి ఎంతగానో ప్రయత్నిస్తున్నారు. అయినప్పటికీ లాభం లేకుండా పోయింది. మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ అభయారణ్యం నుంచి ఆ పెద్దపులి వచ్చినట్లు ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. ఈ పెద్దపులి యాదాద్రి భువనగిరితో పాటు సిద్ధిపేట జిల్లా సరిహద్దులోనూ సంచరిస్తోంది. ఇక హైదరాబాద్ శివారు ప్రాంతంలోనూ ఓ పెద్దపులి తిరుగుతున్నట్లు సమాచారం.

# పెన్షనర్ల కు నిరాశాజనకం

**– స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్(ఎస్ జి పి ఎ టి)**

**భారతీయ వెలుగు,హనుమకొండ,ఫిబ్రవరి 02:**
ఫిబ్రవరి మొదటి తారీకున లోక్ సభ లో ప్రవేశ పెట్టబడిన కేంద్ర బడ్జెట్ పెన్షనర్లకు,.సీనియర్ సిటిజన్స్ కు చాలా నిరాశాజనికం గా ఉందని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు ఎ. రాజేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శి ఎం వి నర్సింగ రావు, అదనపు ప్రధాన కార్యదర్శి వి. రామమనోహర్, ఆర్థిక కార్యదర్శి బి. నర్సయ్య సంయుక్త ప్రకటనలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆకాశాన్నంటిన ప్రస్తుత నిత్యావసర వస్తువుల ధరలతో, ఆసుపత్రులు ఖర్చులతో పెన్షనర్లు, వయోధికులు తీవ్రమైన ఇబ్బందులతో సతమత మవుతున్నారని, వారికి కనీసం ఆదాయపు పన్ను లో కొన్ని రాయితీలు, అరవయ్యేళ్ల వయసు దాటిని వృద్దులకు సంక్షేమ పథకం ఏదైనా ప్రకటిస్తారని ఎంతో ఆశిందామని కానీ, ఆర్థిక శాఖా మంత్రి ప్రతిపాదించిన బడ్జెట్ లో పెన్షనర్ల ప్రస్తావనే లేదని విచారం వ్యక్త పరచారు. ఇప్పటికయినా ప్రభుత్వం తన బాధ్యత గుర్తించి తగు చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడిగా కామరాజు సతీష్ కుమార్ నియామకం

- పార్టీలకు అతీతంగా 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేయాల్సిందే
- కామరాజు సతీష్ కుమార్ డిమాండ్



**భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 02:**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ యువత హక్కుల సాధనకు మరో కీలక అడుగు పడింది. జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడిగా కామరాజు సతీష్ కుమార్‌ను నియమిస్తూ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆదేశాలు జారీ చేశారు. ఈ నియామకాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా కామరాజు సతీష్ కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య కి, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కంచిగారి ప్రవీణ్ కుమార్, బీసీ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు అభిలాష్ గౌడ్ సహా తనకు అండగా నిలిచిన బీసీ మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.
బీసీ సమాజం ఎన్నో ఏళ్లుగా రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా తీవ్ర అన్యాయానికి గురవుతుందని ఆయన పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు పార్టీలకు అతీతంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ పోరాటంలో బీసీ యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని, గ్రామస్థాయి నుంచి గ్రేటర్ హైదరాబాద్ వరకూ సంఘటితంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. బీసీల హక్కుల సాధన, రాజకీయ భాగస్వామ్యం, సామాజిక న్యాయం లక్ష్యంగా జాతీయ బీసీ యువజన సంఘం చేపట్టే కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎన్నికల విధులు నిర్లక్ష్యం చెయ్యొద్దు

**– జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**






**భారతీయ వెలుగు: వికారాబాద్, బ్యూరో, ఫిబ్రవరి:2,**
జిల్లాలో 2 వ సాదారణ మున్సిపల్ ఎనికల్లో విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అదికారులు బాధ్యత గా విధులు నిరవహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. సోమవారము కలెక్టర్ రేట్ కార్యాలయ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల నియమ నిభందనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, పోలింగ్ కేంద్రానికి పూర్తి బాధ్యత వహించాలని, చట్ట బద్దమైన నిర్ణయాలు తీసుకునే అదికారము ఉంటుందని, పోలింగ్ సామగ్రి స్వీకరించి తనికి చేసుకోవాలని, ఒక ఓటర్ ఒక్క ఓటు నిబంధన పాటించాలని, మహిళలకు , వికలాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార మాస్టర్ ట్రైనర్స్ తో ఎనికల విధుల పై అవగాహనా కలిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైనింగ్ నోడల్ అధికారి మాధవ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విక్రమ సింహా రెడ్డి , నాగరాజు, నటరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులు మృతి

- వికారాబాద్ సమీపంలో ఘటన
- దారూర్ మండలం కొండాపూర్ గ్రామంలో విషాదఛాయలు



**భారతీయ వెలుగు: వికారాబాద్, బ్యూరో, ఫిబ్రవరి:2,**
అతివేగంతో దూసుకొచ్చి లారీ తండ్రి కొడుకుల ప్రాణాలను బలిగొంది. ఈ సంఘటన వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు వివరాలు వెళితే ధరూర్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన లాలయ్య అనే వ్యక్తి తన ఆరేళ్ల కుమారుడు కృతిక్ తో కలిసి బైక్‌పై వెళ్తుండగా, వెనుక స్కూటీ పై భార్య, కుమార్తె లు వస్తున్నారు. ఈ క్రమంలో జెసిబి లోడ్‌తో వెళ్తున్న ఒక ట్రక్కు వీరిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరేళ్ల బాలుడు రిత్విక్ అక్కడికక్కడే మృతి చెందగా తండ్రి లాలయ్య తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. స్కూటీ పై ఉన్న తల్లి, కూతురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న వికారాబాద్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. దీంతో కొండాపూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వికారాబాద్ పట్టణ సిఐ రఘు కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. ట్రక్కు డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా నిర్ధారించడం జరిగింది. డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడిపినట్లు అనుమానిస్తున్నామని, అతనికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించిన అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. వికారాబాద్ అటవీ ప్రాంతంలో ఉదయం వేళల్లో పొగమంచు దట్టంగ కురుస్తుందని, దీనివల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వాహనదారులు అప్రమత్తంగా ఉంటూ తక్కువ వేగంతో ప్రయాణించాలని సూచించారు. జరిగిన ప్రమాదం అత్యంత బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# కొప్పవరం జాతరలో యువనేత భిక్షాటన

**– తరతరాలుగా వస్తున్న ఆనవాయితీ**

**భారతీయ వెలుగు, తూ గో జిల్లా ప్రతినిధి (అనపర్తి):**


అనపర్తి మండలం కొప్పవరం సత్తెమ్మ తల్లి జాతర కు ఒక విశేష ప్రత్యేకత ఉంది. సాఫ్ట్వేర్ ఇంజనీర్ అయినా, ధనవంతుడైన, ప్రముఖ వ్యాపార వేత్త అయినా ఎంతటి రాజకీయ నాయకుడైన భిక్షాటన చేసి మొక్కులు తీర్చుకోవడం ఇక్కడ ఆనవాయితీ. రెండేళ్ళకు ఒకసారి జరిగే ఈ జాతరలో భక్తులు విచిత్ర వేషధారణ వేసి జోలె పట్టుకుని ఇంటింటికి తిరిగి భిక్షం ఎత్తుకోవడం ఆశ్చర్యపరుస్తుంది. ఆ విధంగా భిక్షాటనలో సేకరించిన ధనాన్ని సత్తెమ్మ తల్లి కి కానుకగా సమర్పిస్తారు. ఉద్యోగ వ్యాపార రీత్యా ఎక్కడెక్కడ స్థిరపడినప్పటికీ కొప్పవరం పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలు సత్తెమ్మ తల్లి జాతరకు విచ్చేసి తమ మొక్కుబడులు చెల్లించుకుంటారు.కాగా సోమవారం సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవానికి ఎమ్మెల్యే సతీమణి నల్లమిల్లి మహాలక్ష్మి, కుమారుడు యువ నేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి విచ్చేసి అమ్మవారి జాతర సాంప్రదాయ ప్రకారం భిక్షాటన చేసి మొక్కుబడి చెల్లించారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు సైతం భిక్షాటన చేయడం, మొక్కుబడి చెల్లించడం అందరినీ ఆకట్టుకుంది.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పిల్లల భద్రతే ఆపరేషన్ స్మైల్ లక్ష్యం : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా


**– కమీషనరేట్ పరిధిలో 166 మంది బాలలు విముక్తి, 20 కేసులు నమోదు**



**భారతీయ వెలుగు మంచిర్యాల జిల్లా ఫిబ్రవరి 2:**
బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి సంవత్సరం రెండు సార్లు ఆపరేషన్ స్మైల్ మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమాల ద్వారా తప్పిపోయిన, వదిలివేయబడిన, అలాగే కిరాణా దుకాణాలు, మెకానిక్ షాపులు, హోటళ్ళు, వివిధ కంపెనీలు మరియు రోడ్లపై భిక్షాటన చేస్తున్న బాలలను గుర్తించి, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం లేదా అవసరమైతే చిల్డ్రన్ హోమ్‌లకు పంపించడం జరుగుతుంది.
దీనిలో భాగంగా రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఆపరేషన్ స్మైల్--XII కార్యక్రమాన్ని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది, అలాగే చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ తదితర ప్రభుత్వ శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించామని రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్., గారు ఒక ప్రకటనలో తెలిపారు.
రామగుండము కమీషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్‌కు ఒక ఎస్.ఐ మరియు నలుగురు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.
ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు కమీషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్--ఙ×× కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగా, మొత్తం (166) మంది బాల బాలికలను గుర్తించినట్లు వెల్లడించారు.
పెద్దపల్లి జిల్లా పరిధిలోలి బాలురు -- 30, బాలికలు -- 18, మొత్తం -- 48 మందిని గుర్తించి, 05 కేసులు నమోదు చేసి 05 మందిని అరెస్ట్ చేయడం జరిగింది.
మంచిర్యాల జిల్లా పరిధిలోలి బాలురు -- 93, బాలికలు -- 25, మొత్తం -- 118 మందిని గుర్తించి, 15 కేసులు నమోదు చేసి 15 మందిని అరెస్ట్ చేయడం జరిగింది.
ఈ సందర్భంగా సీపీ గారు మాట్లాడుతూ, బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను పరిరక్షించేందుకు ఆపరేషన్ స్మైల్ మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.
ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు గానీ, బాల కార్మికులుగా పనిచేస్తున్నట్లు గానీ, లేదా తప్పిపోయిన, వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 (చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) లేదా డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. బాల కార్మికులను నియమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఆపరేషన్ స్మైల్‌ను విజయవంతం చేయడంలో పోలీస్ శాఖతో కలిసి కృషి చేసిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని సీపీ అభినందించారు.

# అక్రమ కార్యకలాపాల పై ఉక్కుపాదం మోపుతాము

- జనవరి నెలలో 22 కేసులు నమోదు
- జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా



**భారతీయ వెలుగు: వికారాబాద్, బ్యూరో, ఫిబ్రవరి:2,**
జిల్లా వ్యాప్తంగా అక్రమ రవాణా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా అన్నారు. సోమవారం ఎస్పీ జారీ చేసిన ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా జనవరి నెలలోనే జిల్లా వ్యాప్తంగా మొత్తం 22 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. ఇందులో ప్రధానంగా సహజ వనరుల దోపిడీని అరికట్టే క్రమంలో, అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లపై14 కేసులు, అలాగే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎర్రమట్టిని తరలిస్తున్న ట్రాక్టరుపై ఒక కేసు నమోదు చేసి వాహనాల ను సీజ్ చేసినట్లు తెలిపారు.
పర్యావరణానికి ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న నిషేధిత చైనా మాంజా విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచి 4కేసులు నమోదుచేశామని ఆమె వివరించారు. అక్రమ రవాణానే కాకుండా సామాజిక రుగ్మతలపై కూడా టాస్క్ ఫోర్స్ బృందాలు గట్టి నిఘా ఉంచాయి. ఇందులో భాగంగా పేకాట స్థావరాలపై దాడులు చేసి ఒక కేసు, మాదకద్రవ్యాల నిరోధక చట్టం (ఎన్ డి పి ఎస్) కింద ఒక కేసు, ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడుతున్న కల్తీ ఆహార పదార్థాల విక్రయదారులపై ఒక కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఇదే విధంగా నిరంతరం తనిఖీలు కొనసాగుతాయని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలు, పోలీసులకు సహకరించాలని, ఎక్కడైనా చట్టవ్యతిరేక పనులు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా కోరారు.

# హిందువుల పవిత్ర క్షేత్రం శ్రీశైలం ను కాపాడుకుందాం

- పాతాళ గంగలో వెలసిన దర్గాను తొలగించాలి
- దేవాదాయ, ధర్మదాయ శాఖను రద్దు చెయ్యండి
- మంధీర్, మసీద్, చెర్చీలు ఎండోమెంటు కిందకి చేర్చండి
- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం తెలంగాణ సాధు పరిషత్ అధ్యక్షులు శంకర్ స్వామీజీ





**భారతీయ వెలుగు:వికారాబాద్ బ్యూరో, ఫిబ్రవరి :2,**
హిందువుల పవిత్ర స్థలం శ్రీశైలం పాతాళ గంగలో అక్రమంగా నిర్మించిన సమాధి (దర్గా)ను తొలగించాలని కోరుతూ సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కు తెలంగాణ సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీ శంకర్ స్వామీజీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల పవిత్ర స్థలం చారిత్రాత్మక, పౌరాణిక, ఆధ్యాత్మిక, పర్యావరణపరంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీశైలం ద్వాదశ జ్యోతిర్లింగము అష్టాదశ శక్తిపీఠము స్వయంగా వెలిసిన అత్యంత పవిత్రమైనదని మైనదని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచి భూమికి నాభి స్థానం వంటి పవిత్రమైన శ్రీశైలంలో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో గంగమ్మ, పాతాళ గంగ, గంగ మాతగా కొలిసే పాతాళ గంగలో కొందరు అక్రమంగా దర్గాను నిర్మాణం చేశారని, గతంలో కూడా కొందరు అన్యమతస్తులు స్థలమును ఆక్రమించి ప్రార్థన షెడ్డులునిర్మి నిర్మించారన్నారు. ఈ విషయం ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులకు చాలా బాధాకర విషయం, పురాతన ప్రాంత స్వరూపాన్ని దెబ్బతీస్తున్నది. అటవీ, దేవాదాయ, పర్యావరణ చట్టాలకు విరుద్ధంగా ఉందని భవిష్యత్తులో శాంతిభద్రతలకు సమస్యగా మారే అవకాశం ఉందని అన్నారు. లక్షలాది మంది గల శ్రీ మల్లికార్జున స్వామి వారి, శ్రీ భ్రమరాంబ దేవి భక్తుల, శివ స్వాముల మనోభావాలు దెబ్బ తీసే విధంగా ఉందని హిందువుల మంచితనాన్ని ఓపికను, సంస్కారాన్ని, సవాలు చేస్తూ అక్రమంగా నిర్మిస్తున్న ఇతర మతస్తుల ప్రార్థన స్థలాలను దర్గాలను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ సాధు పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ విశ్వాత్మ నందగిరి స్వామీజీ మాట్లాడుతూ శివాకేశవులు వేరుకదాని సనాతన ధర్మం పాటించే ప్రతి హైన్దవుడు ఈ ధర్మ యుద్ధంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. దేవాదయ ధర్మధాయ శాఖను తెలంగాణ ప్రభుత్వం రద్దు చేయాలనీ, మంధీర్ (గుళ్ళు) మసీద్, చెర్చీలు ఎండోమెంటులో చేర్చాలని డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు కొప్పుల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని నాశనం చేసేందుకు దేవాలయాల ప్రాంగణాల్లో మసీదులు దర్గాలు, చెర్చీలు నిర్మిస్తున్నారని ఆరోపించారు. నాలుగు రాళ్లు వేసి దట్టి కప్పి భూ అక్రమణకు పాల్పడుతున్నారని, గత సంవత్సరం ఒకటి ఈ సారి మరొకటి (దర్గా బొంద) కట్టారని ఈ అక్రమ నిర్మాణం ప్రభుత్వం తొలగించాలని కోరారు. పోలీసులకు ప్రజలు కూడా సహకరిస్తేనే శాంతి భద్రతలు అదుపులో ఉంటాయని, ఈ నెల 13 వ తేదీలోపు ప్రభుత్వం తొలగిస్తే సంతోషిస్తామని, అధికారులు చర్యలు తీసుకోకపోతే శివ స్వాములు, సాధారణ భక్తులు, తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ల తో పాటు దేశంలో ని సాదు సంతులు, అగోరాలు 14 వ తేదీన పాతాళ గంగలో అక్రమంగా నిర్మించిన దర్గాను తొలగించేందుకు లక్షలాది భక్తులు తరలి రావాలని పిలుపునిచ్చారు.శ్రీశైలం పవిత్రతను కాపాడాలని శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని కోరుతూ జిల్లా కలెక్టర్ అందుబాటులో లేక పోవడంతో డిప్యూటీ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వంద మంది శివ స్వాములు, బీజేపీ, హిందూ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చైనా యుద్ధ ట్యాంకులు భారత్ సరిహద్దులను దాటాయి: రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై లోక్‌సభలో వాగ్వాదం

**- రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ సభ్యుల నిరసన**
**- ఆర్మీ మాజీ చీఫ్ పుస్తకంలోని అంశాలను ప్రస్తావించిన రాహుల్ గాంధీ**
**- ప్రచురణ కాని పుస్తకంలోని అంశాల గురించి మాట్లాడవద్దన్న బీజేపీ**



ఐదేళ్ల క్రితం నాటి డొక్లామ్ సరిహద్దు ఉద్రిక్తతల అంశాన్ని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రస్తావించడంతో గందరగోళం ఏర్పడింది. చైనా యుద్ధ ట్యాంకులు భారత్ సరిహద్దులను దాటాయని రాహుల్ గాంధీ లోక్‌సభలో అన్నారు. ఆయన వ్యాఖ్యలపై బీజేపీ సభ్యులు నిరసన తెలిపారు.
చైనా సైన్యం భారత సరిహద్దులోకి చొరబడుతోందని ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణే తన పుస్తకంలో రాసిన కొన్ని అంశాలను ఒక మ్యాగజైన్ ప్రచురించింది. ఆ వివరాలను రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రస్తావించారు. లద్దక్, డొక్లామ్ ప్రతిష్ఠంభనకు సంబంధించి దేశ సైనికులకు వాస్తవాలు తెలుసని రాహుల్ గాంధీ అన్నారు. దేశ ప్రజలకు వాస్తవాలు దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలను మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ ఖండించారు.
సభను అవమానించేలా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ చెబుతున్న పుస్తకం ఇంకా ప్రచురణ కాలేదని, ప్రచురితం కాని పుస్తకంలోని అంశాల గురించి ఎలా మాట్లాడతారని రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ నిబంధనల ప్రకారం మాట్లాడాలని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సూచించారు.
వార్తాపత్రికల క్లిప్పింగ్‌లు, ప్రచురణ కాని పుస్తకాలకు సంబంధించిన విషయాలను లోక్‌సభలో ప్రస్తావించకూడదని స్పీకర్ ఓం బిర్లా రూల్ బుక్ నియమాలను చదివి వినిపించారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై మాట్లాడాలని రాహుల్ గాంధీకి సూచించారు.

# చేవెళ్ల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం

**- మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి**





**భారతీయ వెలుగు: వికారాబాద్ బ్యూరో/చేవెళ్ళ:ఫిబ్రవరి,2,**
చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ తన గెలుపు వ్యూహాన్ని వేగవంతం చేసింది. ఈరోజు చేవెళ్ళ మున్సిపల్ పరిదిలో అట్లాస్ ఫంక్షన్ హాల్ లో చేవెళ్ల మున్సిపాలిటీకి సంబంధించి పార్టీ ఖరారు చేసిన అభ్యర్థులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి, కార్తీక్ రెడ్డి అధికారికంగా బి-ఫామ్‌లను అందజేశారు.

1. దూత మల్లేష్
2. డప్పు సువర్ణ చందు
3. బస్తెపురం నాగమణి శ్రీశైలం
4. శేరి పావని శివారెడ్డి
5. దేవుల పల్లి శ్రీనివాస్ రెడ్డి
6. కావలి లక్ష్మీ
7. కుర్వ మంగమ్మ మల్లేష్
8. చాకలి గూడెం పాండు
9. బేగరి అనిల్ కుమార్
10. పెద్దోళ్ల గోపాల్
11. మొహమ్మద్ జహీద్
12. మిట్ట లతదేవి రంగారెడ్డి
13. వెంకమొల్ల కృష్ణ
14. తలారి యాదయ్య
15. నత్తి లావణ్య కృష్ణ రెడ్డి
16. కనకమామిడి నవనీత మల్లారెడ్డి
17. కడమంచి ఆనంద్
18. దండు లతాగౌరి సత్యం

బి-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు తమపై నమ్మకం ఉంచినందుకు పార్టీ నాయకత్వానికి మరియు సబితమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సబిత ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతూ
అభివృద్ధే మా మంత్రం గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే మన అభ్యర్థులను గెలిపిస్తాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల ప్రాంత సమగ్ర అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.
అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి, పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ ఛైర్మెన్ కృష్ణారెడ్డి రెడ్డి, మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్,దేశమళ్ళ ఆంజనేయులు, హన్మంతు రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మల్ల రెడ్డి, రాం ప్రసాద్ , బ్యాగరి సుదర్శన్, ఉపేందర్, రవి కుమార్, ఆసిఫ్, పృథ్వి, రాఘువేందర్ రెడ్డి, తలారి శ్రీనివాస్, ాాఅఏశీశ్రీ నాయకులు, స్థానిక బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు అభ్యర్థులు పాల్గొన్నారు.

# 15న శ్రీ మహా శివరాత్రి జాగారణ

**- జాగారణ సేవా సమితి అధ్యక్షుడు మాడిశెట్టి సదానంద గుప్తా**





**భారతీయ వెలుగు, హైదరాబాద్,ఫిబ్రవరి 02:**
శ్రీ మహా శివరాత్రి జాగారణ సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన రహీంపుర ప్లే గ్రౌండ్స్ లో శ్రీ మహా శివరాత్రి జాగారణ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సేవా సమితి అధ్యక్షుడు మాడిశెట్టి సదానంద్ గుప్త తెలిపారు. గత 15 సంవత్సరాలుగా జాగారణ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహా శివరాత్రి జాగారణ ఆహ్వాన పత్రికను సోమవారం శ్రీ శంకర్ హనుమాన్ జీ దేవాలయలయంలో మంగళహాట్ డివిజన్ కార్పొరేటర్ శశికళ కృష్ణ పరమేశ్వరి సింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శశికళ కృష్ణ మాట్లాడుతూ మాడిశెట్టి సదానందం గుప్తా 15 సంవత్సరాలుగా జాగారణ వేడుకలు విజయవంతంగా నిర్వహిస్తూ భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ పరమేశ్వరి సింగ్, జాగారణ సేవా సమితి అధ్యక్షుడు మాడిశెట్టి సదానందం గుప్తా, ప్రధానకార్యదర్శి ఎస్. రాజన్ కుమార్, పి.రంజిత్ కుమార్, డి.రాజేందర్ సింగ్, డి.శైలేందర్ సింగ్, గోపాల్ సింగ్, యాద శ్రీనివాస్ గుప్తా, జి.గోపాల్ సింగ్, ప్రదీప్ కుమార్, సురేందర్సింగ్, భాగ్య సింగ్, నవీన్ కుమార్, పాండు, సందీప్ గుప్తా, నితిన్ రాజ్, గోవింద్ గుప్తా, మహేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సమ్మెతో కేంద్ర ప్రభుత్వం మెడలు వంచనున్న కార్మిక వర్గం.CITU క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్

**- CITU ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మె బుక్ లెట్, కరపత్రాల పంపిణీ.**




**జహీరాబాద్ భారతీయ వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి :2**
కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియుతో పాటు ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 12న జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెతో కార్మిక వర్గం కేంద్ర ప్రభుత్వం మెడలు వంచనున్నదని తక్షణమే లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని సిఐటియు జహీరాబాద్ క్లస్టర్ కన్వీనర్ మహిపాల్ డిమాండ్ చేశారు. ఈరోజు పలు పరిశ్రమల వద్ద కరపత్రాలు, బుక్ లెట్ విడుదల, పంపిణీ సందర్భంగా ఎస్.మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా, పారిశ్రామిక వేత్తలకు లాభాలు చేకూర్చేందుకు మాత్రమే కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం అన్యాయం అని, మళ్లీ కార్మికులను బానిస వ్యవస్థలోకి నెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అందులో భాగంగానే లేబర్ కోడ్స్ తెచ్చిందని అన్నారు. కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాల ఫలితంగా వచ్చిన చట్టాలను ఒక్క కలం పోటుతో తీసేయడం బిజెపి ప్రభుత్వానికి తగదని అన్నారు. తక్షణమే ఈ లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కిరణ్ కుమార్, శ్రీకాంత్, రామ్ శెట్టి, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్‌లో హైడ్రా రక్షించిన నాలుగు పార్కులు...
# - మౌలిక వసతుల కోసం ఎదురుచూపు

- అభివృద్ధి లేక నిరుపయోగంగా మారిన పార్కులు; అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల్లో అసంతృప్తి
- మౌలిక వసతులు కల్పించాలని ప్రజావాణిలో జోనల్ కమిషనర్ కు వినతి



**నిజాంపేట్, ఫిబ్రవరి 2 భారతీయ వెలుగు**
నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని బృందావన్ కాలనీ, కేజీఎం కాలనీ, విఎన్ఆర్ కాలనీ ప్రాంతాల్లోని నాలుగు పార్కులు గత కొన్ని సంవత్సరాలుగా కబ్జాలకు గురై స్థానిక వాసులకు నిరీక్షణగా మారాయి. దీంతో స్థానిక వాసులతో కలిసి నిజాంపేట్ మాజీ బీజేపీ అధ్యక్షుడు ఆకుల సతీష్ పూర్తి ఆధారాలతో హైడ్రాకు ఫిర్యాదు చేయగా, హైడ్రా ఆక్రమణలను తొలగించి పార్కులకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించింది. అయితే, ఆక్రమణల నుంచి విముక్తి కల్పించిన తర్వాత కూడా ఈ పార్కుల్లో కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయకపోవడంతో, అవి ప్రజలకు ఉపయోగపడకుండా నిరుపయోగ స్థితిలో ఉన్నాయి. బెంచీలు, తాగునీరు, విద్యుత్ దీపాలు, పిల్లల ఆటస్థలాలు వంటి సౌకర్యాలు లేకపోవడంతో వాకింగ్‌కు, విశ్రాంతికి కూడా అనువుగా లేకపోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఈ విషయమై డిప్యూటీ కమిషనర్ షబీర్ అలీకి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ, తగిన చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని ఆకుల సతీష్ ఆరోపించారు. ఫలితంగా, ఫెన్సింగ్ వేసినప్పటికీ పార్కులు మరోసారి కబ్జాలకు గురయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో
ఈ సమస్యను తాజాగా కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ సందీప్ కుమార్ దృష్టికి వినతి పత్రం రూపంలో తీసుకెళ్లగా, స్వీకరించిన ఆయన తక్షణమే పరిస్థితిని పూర్తిస్థాయిలో పరిశీలించి, పార్కుల అభివృద్ధి పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ ---
-
కేజీఎం కాలనీ పార్కులు: బాచుపల్లి కేజీఎం కాలనీ లేఔట్‌లోని 2,000 చ.యార్డుల విస్తీర్ణంలో ఉన్న రెండు పార్కులు 2022లో కబ్జాకు గురయ్యాయి అని వినతి పత్రంలో పేర్కొన్నారు. అప్పట్లో చేసిన ఫిర్యాదులకు స్పందన లేకపోయినప్పటికీ, 2025లో హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ వేశారన్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు మౌలిక వసతులు కల్పించలేదన్నారు.
బృందావన్ కాలనీ పార్క్: సర్వే నెంబర్ 93లోని 20 గుంటల ప్రభుత్వ భూమిని 2020లో పార్కుగా అభివృద్ధి చేయాలని ఉత్తర్వులు జారీ అయినప్పటికీ అమలు కాలేదన్నారు. అభివృద్ధి లోపంతో 2025లో కబ్జాకు గురైన ఈ స్థలాన్ని హైడ్రా కాపాడినప్పటికీ, మౌలిక సౌకర్యాలు ఇప్పటికీ అందించలేదన్నారు.
విఎన్ఆర్ పార్క్: 3 ఎకరాల విస్తీర్ణంలో రూ.2 కోట్ల నిధులతో పార్కు, నర్సరీగా అభివృద్ధి చేసిన ఈ స్థలం 2023లో కబ్జాకు గురైందని తెలిపారు. హైడ్రా ఆక్రమణలు తొలగించినా, తదుపరి అభివృద్ధి చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో తెలియజేశారు . ఈ మేరకు ఆయన పార్కుల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలన్నారు. పార్కులో స్థలాలను చదును చేసి మొక్కలు నాటి, బెంచీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. తాగునీరు, విద్యుత్ దీపాలు వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలి ఆక్రమణదారులపై, నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ గౌడ్, అమలేశ్వరి, ఈశ్వర్ రెడ్డి, పిబి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రత్నాలత కుటుంబాన్ని పరామర్శించిన జానకిరామ్ కుటుంబ సభ్యులు



వైద్య ఆరోగ్య సిబ్బంది రత్నాలత అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపిన మాజీ సర్పంచ్ జానకిరామ్,వైద్య సిబ్బంది సుజాత వారి కుటుంబ సభ్యులు పరామర్శించడం జరిగింది.

## CMRF చెక్ ని అందజేసిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



చేగుంట మండలం అన్నంతసాగర్ గ్రామం మెండే సుజిత్ కుమార్ కి దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి చొరవతో వచ్చిన 60000 రూపాయలు CMRF చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అన్నారు ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎ.శ్రీనివాస్ జనరల్ సెక్రటరీ ఏ ఎం సి డైరెక్టర్ ఎండీ మొజమిళ్ కొండి శ్రీనివాస్,ఎఎంసి డైరెక్టర్ స్టాలిన్ నర్సింలు, బాల్ రెడ్డి, పాల్గొన్నారు

## 13 వ వార్డ్ లో జోరుగా బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం



పరిగి మున్సిపల్ పరిధిలోని 13 వార్డ్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సమీనా మీర్ తాహేర్ అలీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో 13 వార్డ్ అధ్యక్షులు నరేందర్, సయ్యద్ సిద్దిక్, శ్రావణ్ కుమార్, శివ, ఇంద్ర, సురేష్, మజర్, సల్మాన్, శ్రీకాంత్, మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

## 13వ వార్డులో జోరుగా బిజెపి ఇంటింట ప్రచారం



పరిగి మున్సిపల్ పరిధిలోని 13 వ వార్డు బీజేపీ అభ్యర్థి అనూష బాబ్జి ఎన్నికల ప్రచారం లో భాగంగా 13 వ వార్డులోని బీసీ కాలనీ లో ప్రచారం నిర్వహించి బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వెయ్యగలరని ఓటర్లను కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో మహిళా మోర్చా నాయకురాలు కావలి లక్ష్మి, బీజేపీ యువనాయకులు కంకంటి ఆనంద్, బీజేపీ పార్టీ యువకులు ఉదయ్ కిరణ్,శివప్రసాద్ , అఖిల్, శివకృష్ణ, శివకుమార్, కాలనీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికతో భక్తులకు వసతులు కల్పించాలి

» సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలి
» మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
» వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయం లో సమన్వయ సమావేశం





**భారతీయ వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
ఈనెల 14 నుండి 16 వరకు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో నిర్వహించే మహా శివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు పకడ్బందీ ప్రణాళిక ప్రకారం ఆయా శాఖల అధికారులు వసతులు కల్పించాలని జాతర కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించగా, జాతర కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితే, వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతర కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి రాజన్న ఆలయం వరకు వేములవాడ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే రోడ్లలో మరమ్మత్తులు, నిర్మాణాలు, హెలిప్యాడ్ వద్ద, ఇతర చోట్ల బారికేడింగ్ పక్కా ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్ లు సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఈ ఏడాది 600 బస్సులు ఏర్పాటు చేస్తామని, ఇంకా భక్తుల రద్దీకి అనుగుణంగా వాహనాలు అందుబాటులో పెడుతామని ఆర్టీసీ ఆర్ఎం తెలిపారు. జడ్పీ డిప్యూటీ సీఈఓ, వేములవాడ మున్సిపల్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి సంయుక్తంగా ఆలయ పరిసరాలు, పార్కింగ్ స్థలాలు, క్యూ లైన్లు ఇతర చోట్ల మూడు షిఫ్టులో సిబ్బంది ఉండేలా చూడాలని ఆదేశించారు. జాతరకు ముందు నుంచి తరువాత మూడు రోజుల వరకు పారిశుధ్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆద్వర్యంలో బస్సు స్టాండ్, పార్కింగ్ స్థలాలు, ఇతర చోట్ల పూర్తి వివరాలతో హెల్ప్ డెస్క్ లు సిబ్బంది అందుబాటులో పెట్టాలని, ప్రతి చోట అన్ని వివరాలతో కూడిన సైన్ బోర్డులు పెట్టించాలని తెలిపారు. ఆలయంలోని క్యూల వద్ద, పార్కింగ్ స్థలాల వద్ద, బస్సు స్టాండ్లలో తాగు నీటి సౌకర్యం కల్పించాలని మిషన్ భగీరథ, ఆలయ అధికారులను ఆదేశించారు. భక్తులకు అల్పాహారం చక్కటి వాతావరణంలో కల్పించాలని సూచించారు. సెస్ అధికారులు భీమేశ్వర ఆలయం, బద్ది పోచమ్మ ఆలయం, ఇతర చోట్ల 24 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు కూడా చేసుకోవాలని, అధికారులు, సిబ్బంది ఉండాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖా ఆద్వర్యంలో భీమన్న ఆలయం, ప్రసాదం కౌంటర్, పార్కింగ్ స్థలాలు ఇతర చోట్ల వైద్యులు, సిబ్బంది, అంబులెన్స్ లతో సిద్దంగా ఉండాలని, వేములవాడ ఏరియా హాస్పిటల్, సిరిసిల్ల జీజీహెచ్ వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అగ్ని మాపక శాఖా అధికారులు ప్రధాన ఆలయాల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు చెక్ చేయాలని, వారి సిబ్బంది గుడి ఆవరణలో జాతర సమయంలో సిద్దంగా ఉండాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు భక్తులకు అందించే ప్రసాదం, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించాలని ఆదేశించారు. క్యూ లైన్లు, వీఐపీలు, కళ్యాణ కట్ట, ఇతర చోట్ల రద్దీ నియంత్రణ, దర్శనం పూర్తి చేసేందుకు జిల్లా స్థాయి అధికారులను నియమించామని, వారు ఆయా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. నాంపల్లి వద్ద భక్తుల రద్దీ నియంత్రణ, ఏర్పాట్ల కల్పనకు ఇద్దరు అధికారులను నియమించామని వివరిం చారు. కోడెల నిర్వహణ, సంరక్షణ జిల్లా పశు సంవర్ధక శాఖ, ఆలయ అధికారులు సమన్వయంతో చూసుకోవాలని ఆదేశించారు. వేములవాడలో లాడ్జ్ లలో అద్దెలు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. జాతరలో ప్లాస్టిక్ వస్తువులు వినియోగిం చకుండా చూడాలని, క్యూ లైన్ల వద్ద తాగునీటిని స్టీల్ గ్లాస్ లలో ఇవ్వాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులకు సహాయం కోసం వీల్ చైర్లు వాలంటీరను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతర విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి కావాల్సిన గదులు, ఆహారం, ఇతర సదుపాయాలు వేములవాడ ఆర్డీఓ, ఆలయ అధికారులు చూసుకోవాలని సూచించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎక్కడా దర్శనం, వసతులలో ఇబ్బందులు రాకుండా చూడాలని స్పష్టం చేసారు. వచ్చిన భక్తులు దర్శనం, క్షేమంగా వెళ్ళేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. జాతరకు సంబందించిన పనులన్ని రానున్న వారం రోజుల్లో పూర్తి చేయాలని జాతర చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

## - ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు
## - ఎస్పీ మహేష్ బీ గితే

మహా శివరాత్రి సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తూ భద్రత చర్యలు పర్యవేక్షిస్తామని వివరించారు. తిప్పాపూర్ బస్సు స్టాండ్, ఇతర బస్ స్టాండ్, రద్దీ ప్రదేశాల్లో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామివారికి ఏకాంత సేవలు, పూజలు కొనసాగుతాయని ఆలయ అర్చకుడు చంద్రగిరి శరత్ తెలిపారు. భీమేశ్వర ఆలయంలో మహా శివరాత్రి జాతర, స్వామి వారికి పట్టు వస్త్రాల సమర్పణ టీటీడీ, రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో అందిస్తారని వెల్లడించారు. ఈ సమావేశంలో ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓలు రాధాబాయి, వెంకటేశ్వర్లు, రాజన్న ఆలయ ఈఈ రాజేష్, డిఈలు మధు రఘునందన్, మహిపాల్ రెడ్డి వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# మెదక్ జిల్లా పరిషత్ ఉన్నత వెల్దుర్తి పాఠశాల ను సందర్శించిన

**- వెల్దుర్తి ఇన్చార్జ్ తాసిల్దార్ శ్రీనివాస్**





**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 2**
మెదక్ జిల్లా పరిషత్ ఉన్నత యెల్దుర్తి పాఠశాల ను సోమవారం నాడు సందర్శించిన ఇంచార్జ్ తహసీల్దార్ శ్రీనివాస్. వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన సందర్భంగా వారు మాట్లాడుతూపదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించడం జరిగిందనిపరీక్షలు దగ్గరపడుతున్నందున ఉదయం, సాయంత్రం ఇంటి దగ్గర కాలయాపన చేయకుండా చదుకోవాలని, అర్థం కాకుంటే విద్యార్థిని విద్యార్థులకు విద్యను బోధిస్తున్నటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులని అడగాలని, ఎటువంటి ఒత్తిడిలకు గురికాకుండా పరీక్షలకు హాజరై శ్రద్ధగా పరీక్షలు రాయాలని పాఠ్యాంశంలో పరీక్ష పత్రాలలో ఎటువంటి ఒడిదుడుకుల సమస్యలు ఉన్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సంప్రదించాలని ఆయన తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య మాట్లాడుతూ సిలబస్ పూర్తి అయిందని, ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థి విద్యార్థులకు వారు చదువుకున్నటువంటి చదువుపై ఎటువంటి సమస్యలు ఉన్న నివృత్తి చేయడం జరుగుతుందని తెలియజేశారు. మెదక్ జిల్లా వెల్దుర్తి ఉన్నత పాఠశాల జిల్లాలోని మంచి గుర్తింపు ఉన్న పాఠశాలన్ని అలాంటి పాఠశాలకు మునుముందు కూడా మంచి పేరు తీసుకువచ్చే విధంగానే విద్యార్థిని విద్యార్థులు పరీక్షల్లో రాసి ప్రథమ స్థానాలను సంపాదించుకొని వెల్దుర్తి జిల్లా ఉన్నత పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన తెలియజేశారు ని కాకుండా ఆటపాటలలో క్రమశిక్షణగా ఉంటూ విద్యార్థిని విద్యార్థులు మునుమందు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నామని ఆయన తెలియజేశారు తమ తోటి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులకు సరియైన సమయాలను విద్యార్థులకు పాఠంశాలు చెప్పడంలో ఎంతో శ్రద్ధను చూపించి విద్యార్థులకు విద్య పాఠంశాలను నేర్పించడం జరుగుతుందని ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠ్యాంశాలను విద్యార్థిని విద్యార్థులు శ్రద్ధగా చదివి పరీక్షల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను విద్యార్థులు సంపాదించుకోవాలని ఆయన తెలియజేశారుఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్. సీతారాం ఉపాధ్యాయులు వెంకటస్వామి, నర్సింహా రెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతర హుండీ లెక్కింపు:



**భారతీయ వెలుగు - భీమదేవరపల్లి:**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతర హుండీ లెక్కింపును సోమవారం చేశారు. హుండీ ఆదాయము 8, 67, 296 రూపాయలు, 249 గ్రాముల మిశ్రమ వెండి 390 మిల్లీగ్రాముల మిశ్రమ బంగారం వచ్చింది. లెక్కింపు కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ జక్కుల ఐలయ్య, సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, కార్యనిర్వాహణాధికారి కిషన్ రావు, వార్డు సభ్యులు ధర్మకర్తలు, పూజారులు, రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపే వారిని ఉపేక్షించేది లేదు

**- వేములవాడ పట్టణ ట్రాఫిక్ ఆర్ఎస్ఐ సముద్రాల రాజు**



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
మద్యం తాగి రోడ్లపై వాహనాలు నడిపే వారిని ఉపేక్షించేది లేదని పట్టణ ట్రాఫిక్ ఆర్ఎస్ఐ సముద్రాల రాజు అన్నారు. సోమవారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ ఏరియా ఆసుపత్రి వద్ద ఎస్సై ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ మున్సిపల్ ఎలక్షన్ల సందర్భంగా విచ్చలవిడిగా మద్యం సేవించి మద్య మత్తులో వాహనాలతో రోడ్లపైకి వస్తే వారిని విడిచి పెట్టే ప్రసక్తే లేదని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నారు.

# నామినేషన్ కోసం రూ. 8 కోట్ల పన్ను కట్టిన కార్పొరేటర్ అభ్యర్థి..!!!

- సంచలనాన్ని సృష్టించిన కార్పొరేటర్ పదవి కోసం కోట్ల పన్నుల ను వసూలు చేసి రికార్డు సృష్టించిన మున్సిపాలిటీ సిబ్బంది



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 2**
రాజకీయాల్లోకి రావాలంటే పదవి మీద ఎంత వ్యామోహం ఉండాలో తెలీదు కానీ, నిబంధనల ముందు మాత్రం ఎంతటి వారైనా తలవంచాల్సిందేనని నిజామాబాద్ ఘటన నిరూపించింది. కాంగ్రెస్ పార్టీ నుంచి మేయర్ రేసులో ఉన్న శమంత నరేందర్ రెడ్డి, తన రాజకీయ భవిష్యత్తు కోసం ఏకంగా రూ. 8,16,65,000 ఆస్తి పన్నును ఏకకాలంలో చెల్లించి అందరినీ విస్మయానికి గురిచేశారు. 2009 నుంచి అంటే దాదాపు 17 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను, ఎన్నికల నోటిఫికేషన్ పుణ్యమా అని మున్సిపల్ ఖజానాకు చేర్చారు.హైకోర్టు మెట్లెక్కినా తప్పని చెల్లింపునగరంలోని ఒక ప్రముఖ హోటల్‌లో డైరెక్టర్‌గా ఉన్న నరేందర్ రెడ్డి భార్యకు కార్పొరేటర్‌గా పోటీ చేసేందుకు నో డ్యూ సర్టిఫికేట్ అనివార్యమైంది. బకాయిలు చెల్లిస్తేనే సర్టిఫికేట్ ఇస్తామని అధికారులు తెగేసి చెప్పడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. అయితే, అర్ధరాత్రి 12 గంటల వరకు సాగిన వాదనల అనంతరం, చట్టం ముందు అందరూ సమానమేనని, బకాయిలుచెల్లించాల్సిందేనని న్యాయస్థానం స్పష్టం చేసింది. దీంతో చేసేదేం లేక, తన రాజకీయ లక్ష్యం కోసం ఆరు భారీ డీడీల రూపంలో ఆ మొత్తాన్ని మున్సిపల్ అధికారులకు సమర్పించారు.
మున్సిపల్ ఖజానాకు కాసుల వర్షంనిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చరిత్రలో ఒక వ్యక్తి నుంచి ఇంత భారీ మొత్తం పన్ను రూపంలో రావడం ఇదే మొదటిసారి. సాధారణంగా సామాన్యుల దగ్గర వందల రూపాయల పన్ను కోసం కఠినంగా వ్యవహరించే యంత్రాంగం, ఇన్నాళ్లుగా కోట్ల రూపాయల బకాయిని వసూలు చేయలేకపోవడంపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. ఏది ఏమైనా, ఎన్నికలు వస్తేనే బకాయిలు వసూలవుతాయి అనే కొత్త సూత్రాన్ని ఈ ఘటన నిజం చేసింది.
పదవి మిస్ కాకూడదని కోట్ల చెల్లింపుమేయర్ సీటు మహిళలకు రిజర్వ్ కావడంతో నరేందర్ రెడ్డి కోట్లు కట్టేశారు. రేపు ఎన్నికల్లో ఇంకెంత ఖర్చు చేస్తారు అని సామాన్యులు చర్చించుకుంటున్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన ఒకటో వార్డు కాంగ్రెస్ నాయకులు



▪ కండువా కప్పి ఆహ్వానించిన నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్ పల్లి ఒకటో వార్డు కాంగ్రెస్ నాయకులు రేగూరి లత-రాజేశం తో పాటు వందమంది కాంగ్రెస్ నాయకులు సోమవారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ వేములవాడ 28 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుడిసె సదానందం, తదితరులున్నారు.

# కే ఏ టి లెవెల్ 2 ఫలితాలు తూప్రాన్ శ్రీ చైతన్య పాఠశాల ప్రభంజనం

▪ ఉత్తమ ప్రతిభను చాటిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు విద్యార్థులు



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 2**
కె ఏ టిలెవల్--2 ఫలితాల్లో మెదక్ జిల్లా తూప్రాన్ శ్రీ చైతన్య పాఠశాల ప్రభంజనం
తూప్రాన్‌లోని శ్రీ చైతన్య విద్యాసంస్థలలో నిర్వహించిన కే ఏటి లెవల్--2 ఫలితాలు అత్యంత ఘనంగా వెలువడ్డాయి. ఈ పరీక్షలో పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి, అద్భుతమైన ఫలితాలు సాధించారు.ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు కేఏటి ఉరగనేషన్ రూ.20,000/- నగదు బహుమతి అందజేశారు. ఇది విద్యార్థుల కృషికి, పట్టుదలకు ఇచ్చిన గొప్ప గుర్తింపుగా నిలిచింది. ప్రతిభను కనబరిచిన 136 విద్యార్థులకు మేడల్స్డ మెరిట్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా కొంపల్లి జోన్ ఏ జి యం జి.వి .రమణ రావు, జోనల్ ప్రిన్సిపల్ రామకృష్ణ జోనల్ కోఆర్డినేటర్ రవి ,అసోసియేట్ కోఆర్డినేటర్ సోమేష్ పాల్గొన్నారు,పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ, "కేఏటి పరీక్షలు విద్యార్థుల అవగాహన, విశ్లేషణాత్మక ఆలోచన శక్తిని పెంపొందిస్తాయి. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డీన్ అశోక్ రెడ్డి ,ఐ కాన్ ఇన్చార్జ్ రాజేష్ రెడ్డి , సి బ్యాచ్ ఇన్చార్జ్ రమేష్ గౌడ్ ,ఒలంపియాడ్ ఇన్చార్జ్ నందిని ,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని,విద్యార్థులను అభినందించారు.

# ప్రజాసేవలో ముందుంటా

- ఆశీర్వదించి, గెలిపించండి
- 10వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి సిరిగిరి సంగీత- శ్రీకాంత్



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని పదో వార్డ్ ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని మున్సిపల్ పదవ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి సిరిగిరి సంగీత- శ్రీకాంత్ అన్నారు. సోమవారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 10వ వార్డులో స్థానిక ప్రజలతో కలిసి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సంగీత- శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నాయకత్వంలో విద్యావంతురాలనైన నన్ను చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

# ఏనుగు కుటుంబం సేవలను గుర్తించండి

- శాత్రాజ్ పల్లి 2వ వార్డులో ఏనుగు జ్యోతిని గెలిపించండి
- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడిసె సదానందం



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రాజ్ పల్లి గ్రామంలో ఏనుగు మనోహర్ రెడ్డి కుటుంబం చేసిన సేవలను గుర్తించాలని, 2వ వార్డ్ బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా ఏనుగు జ్యోతి-తిరుపతిరెడ్డిని గెలిపించాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడిసె సదానందం అన్నారు. బిఆర్ఎస్ తరఫున బరిలో ఉన్న ఏనుగు జ్యోతి కి మద్దతుగా సోమవారం ఉదయం బిఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులు గ్రామస్తులు ప్రచారాన్ని హోరెత్తించారు. వార్డులోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ, కారు గుర్తుపై ఓటు వేసి ఏనుగు జ్యోతిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ?ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడిసె సదానందం మాట్లాడుతూ గత కొంతకాలంగా ఏనుగు మనోహర్ రెడ్డి కుటుంబం గ్రామస్తులకు సేవలు అందించడంతోపాటు గ్రామ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషిస్తున్నారని, వార్డు సర్వతోముఖాభివృద్ధి చెందాలన్నా, ప్రజా సమస్యలు పరిష్కారం కావాలన్నా విద్యావంతురాలు, సేవా దృక్పథం ఉన్న ఏనుగు జ్యోతిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏనుగు తిరుపతి రెడ్డి, గుడిసె పురుషోత్తం, మెట్ట దేవానంద్ తో పాటు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# భద్రత సిబ్బందికి టార్చ్ లైట్స్, ఫైబర్ లాటీలు అందజేత



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 02:**

ఆర్జీవన్ ఏరియాలో ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఆధ్వర్యంలో భద్రత సిబ్బందికి టార్చ్ లైట్, ఫైబర్ లాటీలు ఆర్జివన్ ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఆర్జీ 1 మేనేజర్ లలిత్ కుమార్ మాట్లాడుతూ మీ రక్షణ కొరకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని భద్రత సిబ్బంది విధి నిర్వహణలో అలస్వత్వం ప్రదర్శించకుండా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి దొంగతనాలు జరగకుండా చూడాలని సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, జూనియర్ ఇన్స్పెక్టర్ చంద శ్రీనివాస్, మహమ్మద్ అక్బర్ అలీ, జమదర్స్, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ రెడ్డి వెంకట్ స్వామి, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సాపూర్ పట్టణంలో ఆరు ఏడు వార్డులలో మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ప్రచారాన్ని నిర్వహించిన

- మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్
- నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి





**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 2**

మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని సోమవారం నాడు6,7వ వార్డులలో మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి .ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ,కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల ద్వారా ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమం తో లబ్ది చేకూరుతుందని అన్నారు. నర్సాపూర్ పట్టణ సమగ్ర అభివృద్ధి,సంక్షేమమే ప్రధాన ఎజెండాగా ముందుకు వెళ్తున్నామని, ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి ద్వారా అభివృద్ధికి బాటలు వేయాలని తద్వారా మున్సిపాలిటీకి మరింత అభివృద్ధికి దోహదం పడుతుందని,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధిని కాంక్షిస్తూ, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అందరూ ఏకతాటిపై నిలిచి శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, రెడ్డిపల్లి సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్, సుధీర్ కుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎరువుల యాప్ పై డీలర్లకు అవగాహన



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ పట్టణ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు ఫర్టిలైజర్ షాప్ డీలర్లకు సోమవారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎరువుల యాప్ పై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. ఎరువుల యాప్ ద్వారా రైతులకు ఏ విధంగా ఎరువులను ఎలా అమ్మాలి అనే దానిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ షాప్ డీలర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి టాపర్లకు రూ.2.2 కోట్ల నగదు బహుమతులు



- అదనపు కలెక్టర్ నగేష్
- శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 2**

తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలని శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ నిర్ణయించిందని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రోత్సహిస్తూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు బహుమతుల ప్రధానం గోడపత్రికలను అదనపు కలెక్టర్ కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఈ ఏడాది (2026)లో ప్రభుత్వ పాఠశాలల నుంచి 10వ తరగతి బోర్డు పరీక్షలు రాసే విద్యార్థుల్లో టాపర్లకు రూ.2.2 కోట్ల నగదు బహుమతులను ప్రకటించిందని ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఫస్ట్ వచ్చిన విద్యార్థికి రూ.5 లక్షలు, రెండో స్థానం వచ్చిన విద్యార్థికి రూ.3 లక్షలు, ప్రతి జిల్లా టాపర్ కు రూ.2 లక్షల చొప్పున, ప్రతి నియోజకవర్గ టాపర్‌కు రూ.ఒక లక్ష చొప్పున, 612 మండలాల్లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థికి రూ.10 వేల నగదు అందజేయనున్నట్టు వెల్లడించింది. దీనికి సంబంధించిన గోడ పత్రికను సోమవారం మెదక్ కలెక్టరేట్ లో డిఆర్డిఓ శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి మున్సిపల్ కమిషనర్స్ కలిసి, రత్నాకర్ శ్రీరామ్ బ్రాంచ్ మేనేజర్ మెదక్, జూనియర్ మేనేజర్ రాజేంద్రప్రసాద్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ శ్రీకాంత్ రవి కుమార్ అదనపు కలెక్టర్ విడుదల చేశారు .

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ సేవా దృక్పథం హర్షనీయమని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కొనియాడారు. లక్ష్యాలు సాధించిన విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలి అన్నారు.

# కార్పొరేట్ విద్యావ్యవస్థను ప్రోత్సహిస్తున్న కేంద్ర బడ్జెట్:



**భారతీయ వెలుగు - భీమదేవరపల్లి:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్ విద్యా వ్యవస్థను ప్రోత్సహించేలా ఉందని యుఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల మనోజ్ అన్నారు. కొఠారి కమిషన్ సూచించిన ప్రకారం విద్యారంగానికి బడ్జెట్ లో 10% ఉండాలన్నారు. కేవలం 1, 39, 289 కోట్లు మాత్రమే కేటాయించడం విద్యారంగంపై కేంద్రం చిన్న చూపు చూపటమేనని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల భర్తీ చేయకుండా కేంద్ర ప్రభుత్వం మాట తప్పిందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేస్తున్న నిత్యవసర సరుకులపై జీఎస్టీ తగ్గించకపోవడం బాధాకరమన్నారు. యువతకు ఉపాధి కల్పించే ప్రణాళికలు బడ్జెట్ లో లేవన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రానున్న రోజుల్లో జిల్లావ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తామన్నారు.

# బైక్ దొంగ అరెస్ట్ -- మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

- మెదక్, రామాయంపేట పరిసరాల్లో పలు కేసుల్లో నిందితుడు అరెస్ట్
- వాహనాల తనిఖీలో వాహనాల దొంగ పట్టుబాటు
- మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ఫిబ్రవరి 02**

మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ద్విచక్ర వాహన దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. ఈ సందర్భంగా మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్ కేసు వివరాలనువెల్లడించారు.నర్సిములు అనే వ్యక్తి పని నిమిత్తం మెదక్‌కు వచ్చి, ఆటో నగర్‌లోని వన దుర్గ భవాని వైన్స్ షాప్ ముందు తన ద్విచక్ర వాహనాన్ని పార్క్ చేయగా, గుర్తు తెలియని వ్యక్తి బైక్‌ను దొంగిలించాడు. ఈ ఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందనితెలిపారు.సోమవారం బోధన్ చౌరస్తా వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో, ఒక వ్యక్తి ద్విచక్ర వాహనంపై వస్తూ పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించగా అనుమానం వచ్చి పట్టుకుని విచారించారు. విచారణలో అతని పేరు కమ్మరి రాములుగా గుర్తించినట్లు తెలిపారు.విచారణలో అతడు పలు ద్విచక్ర వాహనల దొంగతనలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. అతడు గతంలో కూడా మెదక్, రామాయంపేట పరిసర ప్రాంతాల్లో అనేక ద్విచక్ర వాహన దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చిన పాత నేరస్తుడని వెల్లడించారు. అతనిపై మెదక్ రామాయంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు ఆరు కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులుతెలిపారు.నిందితుడి వద్ద నుండి మొత్తం మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, నిందితుడిని రిమాండ్ కు

# ఈ ఏడాది ఫిబ్రవరి 18 లేదా



# 19న రంజాన్ ప్రారంభం

**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**

ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ ఈ ఏడాది ఫిబ్రవరి 18 లేదా 19వ తేదీన ప్రారంభమయ్యే అవకాశం ఉంది. దాదాపు 31 ఏళ్ల తర్వాత రంజాన్ మాసం ఫిబ్రవరిలో రావడం విశేషం. చివరిసారిగా 1995లో ఫిబ్రవరి 1న రంజాన్ మొదలైంది. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం నెలవంక దర్శనం తర్వాతే రంజాన్

# తూప్రాన్ పట్టణంలో 12వ వార్డు కౌన్సిలర్గా అవకాశం ఇవ్వండి సేవకురాలిగా పని చేస్తా

- బొంది అరుణ వెంకట్ గౌడ్



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 2**

మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణ కేంద్రంలో 12వ వార్డ్ కౌన్సిలర్ బరిలో బొంది అరుణ వెంకట్ గౌడ్ బీ ఆర్ఎస్ పార్టీ తరఫున బరిలో నిలుచున్నారు, కౌన్సిలర్ గా ప్రజలు ఆశీర్వదిస్తే సేవకురాలిగా పని చేస్తానని ఆమె తెలియజేశారు, పట్టణంలోని మౌలిక వసతులు, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నగరంలోని డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, మంచినీటి వసతి, పచ్చదనం పరిశుభ్రత, ఇల్లు లేని వారికి సంబంధిత అధికారులతో మాట్లాడి డబల్ బెడ్ రూమ్ వచ్చేలా కృషి చేస్తామని, పెన్షన్ రాణి వృద్ధులకు వితంతువులకు పెన్షన్ కల్పిస్తామని ఆమె తెలియజేశారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బూటకపు హామీలతో ప్రజలను మభ్యపెడుతున్నారని, కళ్యాణ్ లక్ష్మి తులం బంగారానికి పాతాలు ఇచ్చారని, రైతుబంధు పత్తా లేకుండా పోయిందని, తెలంగాణ ఏర్పడిన తర్వాత మన యాస, భాష, సంస్కృతికి భారతదేశంలో ఒక గుర్తింపు వచ్చిందని, తెలుగు సినిమా రంగంలో మన భాషను అవహేళన చేసినమహనీయులకు కాసులు రావాలంటే తెలంగాణ యాస ప్రామాణికంగా మారిందని, తెలంగాణ జాతిపిత కెసిఆర్ తెలంగాణకు ప్రపంచంలో ఒక గుర్తింపును తీసుకువచ్చాడని ఆమె తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ దోచుకో దంచుకో పంచుకో అనే సిద్ధాంతంతో ముందుకు వెళుతుందని, ఇప్పటికైనా ప్రజలు నిజమైన నాయకులను గుర్తించాలని, ప్రపంచవ్యాప్తంగా తెలంగాణకు గుర్తింపు తెచ్చిన నాయకుడు కెసిఆర్ అని ఆమె తెలియజేశారు, 12వ వార్డులో ప్రజలు ఆశీర్వదిస్తే సేవకురాలుగా నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడతానని బొంది అరుణ వెంకట్ గౌడ్ తెలియజేశారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/26/A0320
మంగళవారం ఫిబ్రవరి 3, 2026

# కేసీఆర్‌పై ఉన్న ఆర్థిక, అవినీతి ఆరోపణలపై సీబీఐ,ఈడీతో సమగ్ర విచారణ జరగాలి

**●హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి తీవ్ర విమర్శలు**



ఎల్కతుర్తి, ఫిబ్రవరి 02 భారతీయ వెలుగు
కేసీఆర్‌పై ఉన్న ఆర్థిక అక్రమాలు, అవినీతి ఆరోపణలపై సీబీఐ, ఈడీ సహా కేంద్ర దర్యాప్తు సంస్థలతో సమగ్ర విచారణ జరగాల్సిందేనని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, సిట్ విచారణలో భాగంగా అధికారులు విచారణకు పిలిస్తే, తప్పు చేయనప్పుడు భయమెందుకని ప్రశ్నించారు. కేసీఆర్ అనుచరులు రాస్తారోకోలు,బైక్ ర్యాలీలు చేపట్టడం వెనుక ఉద్దేశ్యం ఏమిటని నిలదీశారు.కేసీఆర్‌ను చట్టాలకు అతీతుడిగా చూపించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని స్పష్టం చేశారు.శిబు సోరెన్, జయలలిత, లాలూ ప్రసాద్ యాదవ్, యడ్యూరప్ప వంటి దేశంలోని ప్రముఖ నాయకులే తప్పులకు జైళ్లకు వెళ్లిన సందర్భాలు ఉన్నప్పుడు, తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసీఆర్ విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ నిర్దోషి అయితే ప్రజలను రోడ్డెక్కించి రాజకీయ డ్రామాలు చేయాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ధనిక తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చారని, వేల కోట్ల అప్పులు చేసి రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టారని రంజిత్ రెడ్డి ఆరోపించారు. ఇప్పుడు ఆ అప్పుల భారాన్ని మోస్తూ ప్రజలకు పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు, ప్రజలకు సంక్షేమ పథకాలు, విద్య,వైద్య రంగాలకు నిధులు కేటాయిస్తూ ముందుకు సాగుతుంటే, అభివృద్ధిని జీర్ణించుకోలేక కేసీఆర్ మరియు ఆయన అనుచరులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. విచారణను ఎదుర్కొనే ధైర్యం లేకనే ప్రజలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు.కేసీఆర్ పాలనలో జరిగిన దోపిడీ, అవినీతి నిజాలు బయటపడాలంటే కేంద్ర దర్యాప్తు సంస్థలతో సమగ్ర విచారణ తప్పనిసరని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం అన్నింటినీ గమనిస్తోందని, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కేసీఆర్‌కు రాజకీయ బుద్ధి చెప్పడం ఖాయమని జోస్యం చెప్పారు.చట్టాన్ని తప్పించుకోవాలని ఎంత ప్రయత్నించినా చివరికి న్యాయం గెలుస్తుందని, కేసీఆర్ అయినా సరే చట్టం ముందు తలవంచక తప్పదని వీరమల్లు రంజిత్ రెడ్డి స్పష్టం చేశారు.

# డాక్టర్ ఉమ్మగాని ప్రమోద్ కుమార్ రచించిన హీలింగ్ రూట్స్" పుస్తకావిష్కరణ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 2
మహబూబాబాద్ జిల్లా లో పుస్తకావిష్కరణ మహోత్సవం?ఔషధ మొక్కల సమగ్ర సమాచారంతో శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమ్మగాని ప్రమోద్ కుమార్ రచించిన హీలింగ్ రూట్స్" పుస్తకావిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ప్రకృతి వైద్య రంగంలో విశేష ప్రాముఖ్యత కలిగిన ఈ పుస్తకాన్ని, విద్యా రంగంలో అగ్రగామిగా ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థల అగ్ర నాయకత్వం అధికారికంగా ఆవిష్కరించడం మనందరికీ గర్వకారణం.
ముఖ్య అతిథులు:
ఆవిష్కర్త: శ్రీ మల్లెంపాటిశ్రీధర్ (ఛైర్మన్, శ్రీ చైతన్య విద్యాసంస్థలు)
మరియు శ్రీమతి మల్లెంపాటి శ్రీవిద్య (డైరెక్టర్, శ్రీ చైతన్య విద్యాసంస్థలు)
కార్యక్రమ విశేషాలు:
చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లంపటి శ్రీధర్ మరియు డైరెక్టర్ శ్రీమతి మల్లంపటి శ్రీవిద్య దివ్య నాయకత్వంలో ఈ పుస్తకావిష్కరణ జరిగింది. తరగతి గదులకు పరిమితం కాకుండా, పరిశోధనలను మరియు విజ్ఞానాన్ని ప్రోత్సహించడంలో శ్రీ చైతన్య కుటుంబం చూపుతున్న నిరంతర మద్దతుకు ఈ



కార్యక్రమమే నిదర్శనం. మా అభ్యర్థనను మన్నించి, మమ్మల్ని ఉత్సాహపరిచిన శ్రీధర్ కి మరియు శ్రీవిద్య కి మా హృదయపూర్వక కృతజ్ఞతలు.?ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఉన్నతాధికారులు మరియు కీలక ప్రతినిధులు కూడా పాల్గొన్నారు: వర్మ (ఎగ్జిక్యూటివ్ డీన్, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలు) బ్రహ్మం ( ఏజీఎం )ప్రకాష్ (ఏజీఎం) గోపాలకృష్ణ (ఏజీఎం )జోనల్ ప్రిన్సిపాల్ శ్రీ రత్నాకర్ ?వీరితో పాటు శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శాస్త్రీయ పరిశోధనల పట్ల మరియు మన భారతీయ మూలికా సంపద పట్ల విద్యాసంస్థకు ఉన్న అంకితభావానికి ఈ కార్యక్రమం ప్రతిబింబంగా నిలిచింది.

# 3 వ వార్డు డోర్ టు డోర్ ప్రచారం లో ఉత్సాహంగా పాల్గొన్న జూపల్లి రమేష్

భారతీయ వెలుగు
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 3 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిన్నంశెట్టి శ్రీను భారీ మెజార్టీతో గెలిపించాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ, జూపల్లి రమేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు అశ్వారావుపేట భవిష్యత్ అభివృద్ధికి కీలకమని ఆయన పేర్కొన్నారు. ఇంటింటికి టింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతి గల్లీ, ప్రతి వీధి సందర్శిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో నేరుగా మమేకమై మాట్లాడటం, వారి బాధలను వినడం జరిగింది.ఈ సందర్భంగా ప్రచార సమయంలో వార్డు ప్రజలు త్రాగునీటి సమస్య, సీసీ రోడ్ల లేమి, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, వీధి దీపాల కొరత, పారిశుధ్య



లోపాలు వంటి సమస్యలను జూపల్లి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తోందని, మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 3 వ వార్డు అభివృద్ధిలో ముందుండే వార్డుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ. మాట ఇచ్చిన హామీలను నెరవేర్చే పార్టీ ఇది.3 వ వార్డులో అభివృద్ధి జరగాలంటే ప్రజలకు అందుబాటులో ఉండే, ఎప్పుడూ ప్రజల మధ్యే ఉండే నాయకత్వం అవసరం. అలాంటి నాయకుడు చిన్నంశెట్టి శ్రీను నిలుస్తున్నారు. ఆయనకు మీరు ఇచ్చే ఒక్క ఓటు వార్డు అభివృద్ధికి పునాది అవుతుంది అని అన్నారు. అలాగే మహిళలు, పేదలు, యువత, వృద్ధుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను జూపల్లి వివరించారు. మహిళలకు ఆర్థిక భద్రత, యువతకు ఉపాధి అవకాశాలు, పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరుస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాంబాబు. సత్యనారాయణ. జూపల్లి ప్రమోద్. ఆకుల శ్రీను. చిన్నంశెట్టి సుబ్బారావు. వేన్నంశెట్టి శీను. చిన్నంశెట్టి నాగేంద్రరావు. చిన్నంశెట్టి నాగు.పసుపులేటి శేఖర్. చిన్న శెట్టి పవన్. చిన్నంశెట్టి శ్రీను. అయినాల స్నేహితు. ఇదిర సాయి. పంచకర్ల సురేష్ బాబు, చిన్నంశెట్టి అప్పారావు. అభిమానులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్కపల్లి లో రసా బసగా మారిన గ్రామసభ





భారతీయ వెలుగు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2
ఎల్లారెడ్డిపేట అక్కపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు గ్రామసభలో కొన్ని నిర్ణయాలు తీసుకొని బెల్టు షాపులపై నిషేధం గ్రామం నుండి బయటకు ఇసుక కానీ మట్టి కానీ తీసుకుపోరాదని గ్రామ సభలో తీర్మానం చేశారు ఎవరైనా అక్క పెల్లి నుండి బయట విలేజ్ లకు ఇసుక తరలించినట్టు ఎవరైనా చూసి చెబితే 5000 రూపాయలు పారితోషికం ఇస్తామని గ్రామసభలో తీర్మానం చేశారు ఇసుక తీసుకెళ్లిన వారికి 50 వేల రూపాయల జరిమానా విధించనున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సర్పంచ్ మాదాసు స్రవంతి బాబు ఉప సర్పంచ్ మందాటి బాబు పాలకవర్గం గ్రామ పంచాయతీ సెక్రెటరీ పవిత్ర గ్రామస్తులు పాల్గొన్నారు

# విద్యార్థులకు వివిధ రకాల వృత్తి నైపుణ్య కళలను మరియు సృజనత్మకతను వెలికితిస్తున్న ప్రథమ్ సంస్థ

**విద్యార్థులకు రెండు రోజుల వివిధ రకాల నైపుణ్య శిక్షణ**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 2
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బయ్యారం బాలిక పాఠశాల లో గల పిల్లలకు క్రియేటివిటీ క్లబ్ లో భాగంగా మండల కేంద్రంలోని పాఠశాలలో ఉన్న కొందరు పిల్లలో ఉన్న సృజనాత్మకతను పెంపొందించడానికి సైన్స్ మరియు వివిధ రకాల థీమ్స్ గురించి అవగాహన కల్పించడానికి
ప్రథమ్ సంస్థ వాళ్ళు ఈ చక్కటి అవకాశాన్ని కల్పించారు. చెన్నై నుండి ఎక్సపర్ట్ స్వాతి ప్రియా విద్యార్థులతో వివిధ రకాల ఎక్సపర్మెంట్స్ చేసి చూపించారు. అనంతరం ప్రథమ్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ స్రవంతి నిర్వహించిన కార్యక్రమానికి




షాద్ నగర్ సెంటర్ హెడ్ శివదుర్గ ప్రసాద్, క్రియేటివిటీ క్లబ్ కో-ఆర్డినేటర్ తాటి మల్లయ్య స్కూల్, ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్య శాఖ అధికారి లక్ష్మణ్ రావు, లావణ్య, గాయత్రి, పల్లవి, సునీత, శ్రీలత, వనజ, మధు బాబు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయల బృందం, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రిటైర్ మండలం విద్యశాఖ అధికారి పి.దేవేంద్ర చారి ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి రిటైర్



మండలం విద్యశాఖ అధికారి పి.దేవేంద్ర చారి మాట్లాడుతూ మా పిల్లలో ఉన్న కళలను మాకు చూపిస్తూ, వారిలో సరికొత్త హంగులతో పిల్లలు మెరుగు పరుచుకుంటున్నారు. ఇలాంటి సృజనాత్మకతను, కళ ను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు పిల్లలకు చాలా అవసరం అని వివరించారు. ఇంతటి అవకాశాన్ని మా పాఠశాలలో నిర్వహించి, ఇలాంటి చక్కటి అవకాశం అందిస్తున్న జిల్లా కో-ఆర్డినేటర్ స్రవంతి ని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

భారతీయ వెలుగు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2
రాజన్న సిరిసిల్ల
శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల ఫిబ్రవరి 1వ తేది నుండి 28 వరకు పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు
నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే విధంగాచట్ట వ్యతిరేక కార్యక్రమాలు



చేపట్టరాదని సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన రాజోలు విద్యార్థులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 2
మహబూబాబాద్ జిల్లా లో
తెలంగాణ రాష్ట్ర సోషల్ స్టడీస్ ఫోరం మరియు గాంధీ జ్ఞాన ప్రతిష్ట ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా స్థాయిలో సోషల్ స్టడీస్ జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ గవర్నమెంట్ హై స్కూల్ మహబూబాబాద్ నందు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా కస్తూరిబా పాఠశాలలు, మోడల్ స్కూల్, ప్రభుత్వ మరియు లోకల్ బాడీ కి చెందిన సుమారు 81 పాఠశాలలు ఇందులో పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా తెలుగు మీడియం విభాగంలో జడ్పీహెచ్ఎస్ రాజోలు పాఠశాలకు చెందిన ఎలగం విష్ణు ప్రియ జిల్లాస్థాయి ప్రథమ స్థానంలో



నిలువగా, ఇదే పాఠశాలకు చెందిన ఎలగం ఉదయ్ కిరణ్ జిల్లా స్థాయి ఇంగ్లీష్ మీడియం విభాగంలో రెండవ స్థానంలో నిలిచి బహుమతులు మరియు ప్రశంస పత్రాలు అందుకున్నారు. అంతే కాకుండా ఈ నెల 8వ తేదీన జరిగే రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ కు మహబూబాబాద్ జిల్లా నుంచి వీరు ప్రాతినిధ్యం వహించనున్నారు. వీరికి గైడ్ టీచరుగా సాంఘిక ఉపాధ్యాయుడు ఎం కిషన్ ప్రత్యేక ప్రోత్సాహాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో కూడా ఉన్నత ప్రతిభా పాటవాలు ప్రదర్శించాలని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎస్ రాఘవేందర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దామోదర్, మోహన్, బీకుచోహన్, సురేష్ రవికుమార్, రాజేశ్వరి, వసంత, కాశీనాథ్ .భవాని, నరేష్, రజనీ, రాణి, ప్రభాకర్, ప్రకాష్ విద్యార్థులను అభినందించారు.

# ఫోన్ ట్యాపింగ్ నేరం కాదు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్

భారతీయ వెలుగు ఫిబ్రవరి 02 చేవెళ్ల నియోజకవర్గం
ఫోన్ ట్యాపింగ్ నేరం కాదు అని ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. దేశ రక్షణా ప్రజల భద్రత రాష్ట్రం భద్రత కోసం ఫోన్ ట్యాపింగ్ చేయడం నేరం కాదు అన్నారు. అట్లా ఐతే అధికారం లో ఉన్న రేవంత్ రెడ్డి ఇపుడు ఫోన్ ట్యాపింగ్ చేయడా ఆయన చేసేది నేరం కాద, అన్ని రాష్ట్రాల్లో ఫోన్ ట్యాపింగ్ జరుగుతుంది అక్కడ ఎలాంటి చర్చలు లేవు పరిపాలన చేతగాక ఈలాంటివి చేస్తున్నాడు రేవంత్ రెడ్డి ఆయన టూర్లు తిరగడానికి ప్రజల దృష్టి మలిచే ప్రయత్నం చేస్తున్నారని, ఇది చేత కానీ ప్రభుత్వం ప్రజలకు అంత తెలుసు నీ పతనం మొదలైంది రేవంత్ రెడ్డి అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిరేవుల ప్రజలు




మెచ్చే యాంగ్ డైనమిక్ లీడర్ సి ఎచ్ క్రాంతి కుమార్, బొప్పి ప్రవీణ్,హైతాబాద్ గంగిడి సుదర్శన్ రెడ్డి పాల్గొనారు

# మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రెస్ కార్యాలయంలో మెగా 9 టివి క్యాలెండర్ ఆవిష్కరించిన

**●టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 2
మహబూబాబాద్ జిల్లా లో అనంతరం టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.మెగా 9 టీవీ వారు ప్రజలకు వారధిగా నిలవాలని, ప్రజలకు ఉపయోగపడే విధంగా నిరంతరం అందుబాటులో ఉండాలని కోరారు. అనతి కాలంలోనే ప్రజలు మెగా9 టీవీ ని ఆదరించారని, భవిష్యత్తులో మరింత అభివృద్ధిని సాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మెగా 9 టీవీ మహబూబాబాద్ జర్నలిస్ట్ ఉమ్మగాని మధు, టియుడబ్ల్యూజే (ఐజేయు)



జిల్లాప్రధానకార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, జిల్లా నాయకులు గాడిపల్లి యాదగిరి, టి యు డబ్ల్యు జే హెచ్ (143) జిల్లా కోకన్వీనర్ శేఖర్, సీనియర్ జర్నలిస్ట్ లు కరుణాకర్, అశోక్, సుధాకర్, నాగరాజు, పూర్ణచందర్, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు..

# పెద్దవీడు లో తొమ్మిది దాటిన వీడని పొగమంచు

భారతీయ వెలుగు ఫిబ్రవరి 02 షాబాద్ మండలం
ఉదయం దట్టమైన పొగమంచుతో కమ్మేశాయి. తెల్లవారుజాము నుంచి కనిపించిన ఈ పొగమంచు కారణంగా పరిసర ప్రాంతాలు పూర్తిగా పొగతో తలపించేలా కనిపించాయి. రోడ్లు, చెట్లు, భవనాలు పొగమంచు తెర వెనక కనుమరుగు అయ్యాయి. ఊరులో నుండి వెళ్లే స్కూల్ బస్సులు తెగ ఇబ్బంది పడరు పొగమంచు తీవ్రంగా ఉండటం తో. ముఖ్యంగా ఉదయం 8 గంటల వరకు దృశ్యమానత (విజిబిలిటీ) బాగా తగ్గిపోవడంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు.



# సోమవారం జరిగిన గిరిజన దర్బార్లోప్రభుత్వ సంక్షేమ పథకాలు వివిధ సమస్యలపై గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించిన పి ఓ ఐ టి డి ఎ భద్రాచలం.

భారతీయ వెలుగు ఫిబ్రవరి 2 బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

గిరిజన దర్బార్ లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు వివిధ సమస్యలపై అర్జీలు సమర్పించడానికి వచ్చే గిరిజన కుటుంబాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో వివిధ సమస్యల గురించి విన్నవించడానికి వచ్చిన గిరిజనుల నుండి యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన అర్జీలు స్వీకరించి, ఐటీడీఏ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఈరోజు గిరిజన దర్బార్ కు ఎక్కువ శాతం గిరిజనులు పోడు భూముల పట్టాల కొరకు, గిరి వికాసం ద్వారా సబ్సిడీపై కరెంటు, బోరు, మోటార్ల కొరకు, పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించుట కొరకు, అలాగే భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు ,గిరిజన గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి బోరు, మోటార్లు ఇప్పించుట



కొరకు, మారుమూల ప్రాంత గిరిజన గ్రామాలకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం, కరెంటు ఇప్పించుట కొరకు, నూతనంగా మత్య సొసైటీలు ఏర్పాటు కొరకు, వితంతు, ఒంటరి మహిళ, ఆసరా పెన్షన్లు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, అలాగే దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు, ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులో జరిగిన తప్పులను సరిదిద్దుట కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. జూలూరుపాడు మండలం గురువాగు తండా గ్రామానికి చెందిన తులసి సోలార్ విద్యుత్ కనెక్షన్ బోరు మోటారు ఇప్పించుట కొరకు, అశ్వాపురం మండలం మామిళ్ళ వాయి గ్రామానికి చెందిన గిరిజనులు పోడు భూములలో సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, పెనుబల్లి మండలం వీఎంబంజర గ్రామానికి చెందిన లక్ష్మీ, పినపాక మండలం తొగూడెం గ్రామానికి చెందిన పాపమ్మ భూ సమస్యలు పరిష్కరించుట కొరకు, ములకలపల్లి మండలం సీతయ్య గూడెం గ్రామానికి చెందిన సాలమ్మ ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించుట



కొరకు, సత్తుపల్లి మండలం కాకరపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ పోడు పట్టాలు ఇప్పించుట కొరకు, ఏంకూరు మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన రాధా వ్యవసాయ బోరు మోటర్ ఇప్పించుట కొరకు, చర్ల మండలం సున్నం గుంపు గ్రామానికి చెందిన ఇసుక సొసైటీ మహిళలు ఇసుక సొసైటీ కి సంబంధించిన సమస్యలు పరిష్కరించుట కొరకు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏపీఓ పవర్ వేణు,ఎస్ డిసి ఉదయ్ కుమార్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఏ డి ఎం హెచ్ ఓ సైదులు, ఏవో సున్నం రాంబాబు, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏ పీ ఓ పవర్ వేణు, పి వి టి జి అధికారి గన్య, మేనేజర్ ఆదినారాయణ,ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, జేడియం హరికృష్ణ, ఎల్ టి ఆర్ డి టి నాగేశ్వరరావు, హౌసింగ్ ఏఈ హేమంత్, ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది లింగా నాయక్, మోహన్, భార్గవి, రామ్ కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి మన బోడ శ్రీనివాస్ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 2

మహబూబాబాద్ మున్సిపాలిటీ 20వ వార్డులో మార్పు కోసం అడుగు పడుతున్నాయి!మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు ఇప్పుడు ఒక కీలక మలుపులో ఉంది. రాజకీయాల్లో పదవుల కంటే ప్రజా సేవకే ప్రాధాన్యతనిస్తూ, దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, సామాన్యుడి గొంతుకగా నిలిచిన బోడ శ్రీనివాస్ నాయక్.. ఇప్పుడు మీ ముందుకు కౌన్సిలర్ అభ్యర్థిగా వస్తున్నారు. బోడ శ్రీనివాస్ నాయక్ ఈ ప్రాంత నివాసిగా ప్రతి ఒక్కరికీ సుపరిచితులు. ఆయన కేవలం నాయకుడు మాత్రమే కాదు, 20వ వార్డులోని ప్రతి గల్లీ కష్టనష్టాలు తెలిసిన వ్యక్తి. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా మొదటి నుంచి పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తూ వస్తున్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా అది డ్రైనేజీ సమస్య కావచ్చు, రోడ్ల పరిస్థితి కావచ్చు.. ముందుండి పోరాడే వ్యక్తిగా ఆయనకు మంచి పేరుంది.

మెరుగైన మౌలిక వసతులు:

వార్డులో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ పనులు, రోడ్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయడం.అందుబాటులో ఉండే నాయకత్వం: ఏ సమస్య వచ్చినా కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ప్రజల వద్దకే పాలనను తీసుకురావడం.యువతకు అండగా, స్థానిక యువతకు ఉపాధి మార్గాల పట్ల అవగాహన కల్పించడం మరియు క్రీడా ప్రాంగణాల అభివృద్ధి. మహిళా సాధికారత, మహిళా సంఘాలకు మున్సిపాలిటీ ద్వారా అందే ప్రయోజనాలను నేరుగా లబ్ధిదారులకు అందేలా చూడటం. శ్రీనివాస్ నాయక్ మనలో ఒకరు. మన కష్టాన్ని పంచుకునే వ్యక్తి. రాజకీయం అంటే వ్యాపారం కాదు, అదొక సేవ అని





నమ్మే వ్యక్తి. 20వ వార్డు ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందాలన్నా, అవినీతి లేని పాలన అందాలన్నా బోడ శ్రీనివాస్ నాయక్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.మన వార్డు – మన నాయకుడు – మన అభివృద్ధి వార్డు అభివృద్ధికి బాటలు వేద్దాం.. శ్రీనివాస్ నాయక్ ని గెలిపిద్దాం!

బోడ శ్రీనివాస్ నాయక్ ప్రచారంలో జోరు

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పోటీల్లో నిలుస్తున్న వార్డ్ కౌన్సిలర్ బోడ శ్రీనివాస్ నాయక్ ప్రచారం రోజురోజుకు ప్రచారం జోరు అందుకుంటుంది.. ప్రతి ఇంటింటికి వెళుతూ.. ప్రతి ఒక్కరిని పలకరిస్తూ.. ప్రచారాన్ని రోజుకు మలుపు తిప్పుతున్నారు.. దీంతో 20వ వార్డులో రాజకీయ ప్రత్యర్థులకు చుక్కలు కనిపిస్తున్నాయి.. ప్రస్తుతం శ్రీనివాస్ నాయక్ ముందుగా కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి బంగపడ్డారు. కానీ అతనికి టికెట్ రాకపోవడంతో రెబల్ అధ్యర్థిగా 20వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా వారిలో ఉండాలని నిర్ణయించుకున్నారు.. దీంతో తన క్రేజ్ మరింత రెట్టింపుగా పెరిగిపోయింది.. ప్రజలు సైతం ప్రచారానికి కదం తొక్కుతున్నారు నేను 20 వార్డు మెంబర్ పోటీలో ఉన్న నేను మీ బోడ శీను నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని మనవి

# కార్పొరేషన్ మేయర్/మున్సిపల్ చైర్మన్ ఎంపిక ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి,

**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్, రాణి కుముదిని**

భారతీయ వెలుగు మంచిర్యాల జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు ఫిబ్రవరి 2, 2026:

2వ సాధారణ మున్సిపల్ కార్పొరేషన్ / మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా మేయర్ / చైర్మన్ ఎంపిక ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషనర్ రాణి కుముదిని అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ శ్రీదేవి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్ల లతో మున్సిపల్ ఎన్నికలలో భాగంగా మేయర్ / చైర్మన్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని,మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపాలిటీ/



మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో నామినేషన్లు స్వీకరించడం జరిగిందని, అభ్యంతరాలు, ఉపసంహరణల అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల జాబితాను తయారు చేయడం జరుగుతుందని, వెంటనే గుర్తుల కేటాయింపు చేసి బ్యాలెట్ పేపర్లను ముద్రణకు సిద్ధంగా ఉండాలని తెలిపారు.11వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని,12 రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13 వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మేయర్లు / చైర్మన్ల ఎంపిక ప్రక్రియ లో ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఇందులో భాగంగా ఎంపిక చేయబడిన అధికారులకు ఆన్లైన్ ద్వారా కమిషనర్ అండ్



డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు 4 మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణ అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడుతున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల అనంతరం మేయర్ / చైర్మన్ ఎంపిక ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు జశ్వంత్, రాజేంద్రప్రసాద్, మహేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ దేవరకొండ కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి. 2. దేవరకొండ. నల్గొండ జిల్లా

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నేడు దేవరకొండ పట్టణంలోని 1వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఇలియాస్ తల్లి ఇశ్రాత్ జహా తో పాటు 30 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు.మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది.

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా



వ్యక్తం చేశారు.

ఇలియాస్ మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరడం గర్వకారణమని తెలిపారు.భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ సిరాజ్ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, పి ఐ సి ఎస్.చైర్మన్ వేణుధర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్ పున్నబోయిన సైదులు, నాయకులు పాప నాయక్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఇస్మాయిల్,సద్దాం, అన్వార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల అభ్యంతరాల పరిష్కారంలో నిబంధనలు పాటించాలి,

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2, 2026:

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్లపై అందిన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారంలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి నామినేషన్లపై అందిన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులకు సంబంధించి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్లపై అందిన దరఖాస్తులను ఎన్నికల నిబంధనల ప్రకారం పరిష్కరించి అర్హులైన అభ్యర్థుల జాబితా తయారు చేయాలని, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా



ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ పట్టణంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అమృత్ 2.0 క్రింద పట్టణంలో చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి, వచ్చే వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా పనులు



వేగవంతం చేయాలని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనంలో ప్రభుత్వం చేపట్టిన మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులను సన్నద్ధం చేయాలని, ఉత్తమ ఫలితాలు సాధన దిశగా ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాటి, బొగంపల్లి రోడ్డు మంజూరు చేయాలని మంచిర్యాల కలెక్టర్ కు వినతి పత్రం అందజేత,

భారతీయ వెలుగుమంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 :

నేన్నెల, మండల లోని కోణంపేట గ్రామం ఆమ్లెట్ పాటి 120 జెనాభా, మన్నెగూడెం ఆమ్లెట్ బొగంపల్లి 140 జెనాభా కలిగిన గిరిజన వాడలు, కోణంపేట ప్రాథమిక పాఠశాలనుండీ పాటి ఒక కిలోమీటర్ 2చిన్న ఒర్రెలు, అదనంగా బొగంపల్లి ఒక కిలోమీటర్లు గిరిజన కోలామ్స్ ప్రజలు నివసిస్తారు. ఈ వాడలకు వెళ్ళాలి అంటే నాలుగు చిన్న చిన్న వాగులు దాటి ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం బొగంపల్లి నుండీ ప్రాణహిత కాలువ నిలగిరి తోట వరకు 1ఎఎ రోడ్డు మంజూరు అయ్యి బ్రిడ్జి పనులు కొనసాగుతున్నాయి. మరో రెండు బ్రిడ్జిలు నిర్మిస్తే ప్రయాణం సౌకర్యంగా ఉంటుందని గ్రామస్థులు వేడుకుంటున్నారు. అయితే మరో కిలోమీటర్ రోడ్డు కు అనుమతులు లేవని అధికారులు తెలుపుతున్నారు మిగిలిన కిలోమీటర్ ప్రధాన రోడ్డు బొగంపల్లి కి, పాటి వాడకు సీసీ రోడ్డు,సీఎం గిరివికాస క్రింద ఏర్పాటు చేసిన బోర్లకు



విద్యుత్ సౌకర్యం, గిరిజనులకు పోడు పట్టాలు కల్పించాలని కోరుతూ మంచిర్యాల, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కి వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి పలు సమస్యలపై తక్షణమే ఎంక్వయిరీ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు అదేశించారు. ఈ కార్యక్రమం లో కొలవార్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జెడ్.పి.టి సి సభ్యులు కొడిపే శంకర్, మన్నెగూడెం సర్పంచ్ బానోత్ మధుకర్, మాజీ సర్పంచ్ బాపు, మాజీ ఉప సర్పంచ్ మధునయ్య,వార్డ్ సభ్యులు మారయ్య యువకులు సురేష్, భీమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

**బిఆర్.ఎస్.మండల అధ్యక్షుడు.తాటికొండ సీతయ్య.**

ఫిబ్రవరి 2 భారతీయ వెలుగు న్యూస్ తుంగతుర్తి

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య పత్రిక సమావేశంలో మాట్లాడుతూ..... కేంద్ర బిజెపిప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి కావాల్సిన నిధులు కేటాయించడం లో పక్ష పాత వైఖరి చూపించింది రాష్ట్రానికి కావాల్సిన రావాల్సిన వ్యవసాయరశీగానికి రైల్వే విమానయానా రంగాలకు నిధులు కేటాయించ లేదు ఉపాధి కల్పనా రంగం లో కూడా సరియైన నిధులు కేటాయించడం లో బిజెపి.ప్రభుత్వం విఫలమైంది రాష్ట్ర ప్రజలు 8మంది కాంగ్రెస్ ఎంపీ



లను 8మంది బిజెపి ఎంపీలను గెలిపిస్తే రాష్ట్రానికి నిధులు తేవడం లో విఫల మయ్యారని అదే కెసిఆర్ నాయకత్వం లో ఎంపీ లను గెలిపిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని రాష్ట్రం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర నిధులు రాబట్టడం లో వైఫల్యం చెందిందని అందుకే ప్రజలు వాస్తవ రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకొని కాంగ్రెస్ బిజెపి పార్టీలకు భవిష్యత్ లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు తిరిగి రాష్ట్రం లో కెసిఆర్ ప్రభుత్వం తెచ్చే విధంగా ప్రజలు సమాయాత్తం కావాలని పిలుపునిచ్చారు

ఈ సమావేశం లో.........

జిల్లానాయకులు గుండగాని రాములుగౌడ్ మండల నాయకులు తునికి సాయిలు గౌడ్ గోపగాని రమేష్ గౌడ్ చింతకుంట్ల భాస్కర్ గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు,,

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02:

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని భీమారం ఎస్సై ఏ. రాజేందర్ అన్నారు, సోమవారం రోజున మంచిర్యాల-చెన్నూర్ ప్రధాన రహదారిలోని భీమారం వద్ద గల ఆవుడం ఎక్స్ రోడ్ వద్ద పోలీస్ సిబ్బందితో కలసి డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన పత్రాల తనకి నిర్వహించారు, భీమారం ఎస్సై ఏ. రాజేందర్ మాట్లాడుతూ వాహనదారులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, మద్యం తాగి వాహనాలను నడపవద్దని, వాహనాలకు సంబంధించిన పత్రాలను దగ్గర ఉంచుకోవాలని, మైనర్లు వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ లైసెన్సులు కలిగి ఉండాలని అన్నారు, వారి వెంట పోలీస్ సిబ్బంది మేకల శ్రీకాంత్, అశోక్, లక్ష్మయ్య ఉన్నారు





# నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలపడమే ధ్యేయంగా

### పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు....

**భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం:** పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, నియోజకవర్గంలో గెలిచింది మొదలు, ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వాటి పరిష్కారమే లక్ష్యంగా వడివడిగా అడుగులు వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం లో గడిచిన రెండున్నర సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజల అభిమానాన్ని విశ్వాసాన్ని నిలుపుకున్నారు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఎమ్మెల్యే పాయం నియోజకవర్గంలోని అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు చేరువ చేస్తూ, వివాదాలకు పోకుండా తన పని తాను చేసుకుంటూ పోతున్నారు. పినపాక నియోజకవర్గం అత్యంత వెనుకబడిన గిరిజన ఆదివాసి ప్రాంతం కావడంతో నియోజకవర్గంలోని ఆదివాసీలకు గిరిజనులకు దళితులకు ఎక్కువ మొత్తంలో ఇందిరమ్మ ఇండ్లను, కేటాయించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పట్టు పట్టి అధిక మొత్తంలో ఇందిర ఇండ్లు మంజూరు చేయించారు ఎమ్మెల్యే పాయం. నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు వాటి ద్వారా రైతులకు సాగు, త్రాగునీరు అవసరాలు తీరే విధంగా, ప్రాజెక్టులు పూర్తి అయ్యేందుకు చర్యలు చేపడుతున్నారు ఎమ్మెల్యే పాయం. అంతర్గత సిసి రోడ్లు తారు రోడ్లు కల్వర్టులు, సైడ్ డ్రైన్, హైలెవెల్ బ్రిడ్జిలను ఎప్పటికప్పుడు ప్రజా అవసరాలను గుర్తిస్తూ వాటిని పూర్తి చేస్తున్నారు ఎమ్మెల్యే పాయం. వైద్య పరంగా మణుగూరు ఏరియా ఆసుపత్రిని సకల సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు ఏరియా ఆసుపత్రిలో రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల స్పెషాలిటీ డాక్టర్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఒకప్పుడు వైద్యం కోసం దూర ప్రాంతాలకు పోయే నియోజకవర్గంలోని ప్రజలు ఎమ్మెల్యే



చొరవతో స్థానికంగా మణుగూరు ఏరియా ఆసుపత్రిలోనే సకల సౌకర్యాలతో వైద్యం చేయించుకుంటూ ఆసుపత్రి వైద్యం ప్రభుత్వం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు నియోజకవర్గ ప్రజలు. అశ్వాపురంలో సెంట్రల్ లైటింగ్ రోడ్డు విస్తరణ పనులు, మణుగూరులో సెంట్రల్ లైటింగ్ రోడ్డు విస్తరణ పనులు, ఆళ్లపల్లి గుండాల్లో రోడ్డు కనెక్టివిటీ తార్ రోడ్లను వేయించి అక్కడి సుదీర్ఘ కాలంగా ఉన్న ప్రజల రవాణా కష్టాలు తీరే విధంగా పనులు చేపడుతున్నారు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ప్రభుత్వం అందిస్తున్న, ఉచిత సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు, ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు పెద్దపీట వేస్తూ డ్వాక్రా రుణాల మంజూరు, వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకుపోతూ అర్హత ఉన్న పేదవారికి అందే విధంగా పాలన అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో నమ్మకం విశ్వాసం పెరిగే విధంగా కృషి చేస్తున్నారు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. వివిధ వేదికల్లో క్యాంప్ ఆఫీసులో కార్యాలయాల్లో ప్రజల అందిస్తున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజా అవసరాలకు ఆకాంక్షలకు అనుగుణంగా, పనిచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒప్పించి అభివృద్ధి కార్యక్రమాలను వడివడిగా ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోయే విధంగా చొరవ చూపుతున్నారు ఎమ్మెల్యే పాయం. ప్రజలకు రోడ్డు కావాలన్నా, సైడ్ డ్రెయిన్ కావాలన్నా, వాటర్ ట్యాంక్ కావాలన్నా, నియోజకవర్గంలో ఏ సమస్య అయినా నన్ను నేరుగా ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, ప్రజలు కలిసి వారి సమస్యను తెలియజేస్తే వాటి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పలు వేదికలపై చెప్పడం ఎమ్మెల్యే పాయం పనితీరుకు నిదర్శనం అని పలువురు మేధావులు నియోజకవర్గం ప్రజలు అనుకుంటున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను త్వరితగతిన అందిస్తూ వారికి సంజీవినిలా ఆదుకుంటున్నారు ఎమ్మెల్యే పాయం. ఉమ్మడి జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రుల సహకారం ఎమ్మెల్యే పాయం కు ఉండడంతో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను చేపడుతున్నారు ఎమ్మెల్యే పాయం.

గడచిన రెండున్నర ఏళ్లలో నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నడు మడమ తిప్పకుండా ప్రజాక్షేత్రంలో ఉంటూ , ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నారు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదివాసి గిరిజనుల కష్టాలను తీర్చాలని దృఢ సంకల్పంతో భవిష్యత్తు ప్రణాళికలతో వడివడిగా అడుగులు వేస్తున్నారు ఎమ్మెల్యే పాయం. నియోజకవర్గంలో అత్యంత వెనుకబడిన గిరిజన ఆదివాసి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి వారి సొంత ఇంటి కలను నిజం చేసేందుకు కృషి చేస్తున్నారు ఎమ్మెల్యే పాయం. నియోజకవర్గంలోని సబ్బండ వర్గాల అభివృద్ధి సంక్షేమాన్ని భద్రతకు ఎమ్మెల్యే చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చర్యలను రాజకీయ విశ్లేషకులు నియోజకవర్గ ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## ఎడ్యుకేషన్ లో దేశెట్టి చంద్రశేఖర్ కు డాక్టరేట్..

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి**



2

మహబూబాబాద్ జిల్లా
బయ్యారం మండలం మరియు గ్రామానికి చెందిన దేశెట్టి వెంకటేశ్వర్లు, ఉపేంద్ర దంపతుల కుమారుడు దేశెట్టి. చంద్రశేఖర్ కు ద్రవిడియన్ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ప్రొఫెసర్ మరియు ఇంచార్జ్ (ఎస్ ఎల్ ఈ టి హైదరాబాద్ తెలంగాణ) డాక్టర్. కె. రవికాంత్ రావు గారి పర్యవేక్షణలో కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో నాణ్యమైన ఉపాధ్యాయ విద్య కోసం బీఈడీ కళాశాలల విధులు అనే అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని ద్రవిడియన్ విద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ విభాగం దేశెట్టి చంద్రశేఖరకు డాక్టరేట్ ప్రకటించింది డాక్టర్. దేశెట్టి చంద్రశేఖర్ మహబూబ్ లోని మార్గదర్శి విద్యా కళాశాలలో టీచింగ్ మెథడ్స్ ఫర్ బయోలాజికల్ సైన్స్ లెక్చరర్ గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దేశెట్టి చంద్రశేఖరను కళాశాల సెక్రటరీ ఎమ్మెల్సీ రవీందర్ రావు కరస్పాండెంట్ సంధ్యారాణి డాక్టర్. ఎల్. వెంకట్ రామ్ రెడ్డి, జగన్మోహన్రావు, మరియు ప్రిన్సిపాల్ డాక్టర్, యూ. అరుణ్ కుమార్,బాలాజీ, శ్రీరామ్ మరియు కుటుంబ సభ్యులు, బంధువులు మిత్రులు, తదితరులు అభినందనలు తెలిపినారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సిఐ పి.నాగరాజు మరియు ఎస్సై టీ. యయాతి రాజు




**భారతీయ వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.**
అశ్వరావుపేట పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సిఐ పి.నాగరాజు ఎస్ హెచ్ ఓ టి. యాయాతి రాజు రెండో తారీకు సోమవారం పరిశీలించారు. చిన్నం శెట్టి వారి వీధి పాఠశాల సహా 15 ప్రాంతాల్లోని 35 కేంద్రాలను తనిఖీ చేశారు. ఓటర్లకు ఇబ్బంది లేకుండా ర్యాంపులు, లైటింగ్, త్రాగునీరు వంటి కనీస వసతులపై ఆరా తీశారు. ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలకు అనుగుణంగా ల్యాబ్ టెక్నీషియన్లు పనిచేయాలి,,

### మంచిర్యాల జిల్లా వైద్యాధికారి ఎస్. అనిత,,

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జ ఫిబ్రవరి 02:**
వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలను ల్యాబ్ టెక్నీషియన్లు పాటించాలని మంచిర్యాల జిల్లా వైద్యాధికారి ఎస్. అనిత అన్నారు, సోమవారం రోజున మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయము నందు ప్రభుత్వం కొత్తగా నియమించిన 71 మంది ల్యాబ్ టెక్నీషియన్లకు శిక్షణ తరగతులను ప్రారంభించారు, మంచిర్యాల జిల్లా వైద్యాధికారి ఎస్. అనిత మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ల్యాబ్ టెక్నీషియన్లు సమయపాలన పాటించాలని, రోగుల నుండి సేకరించిన రక్త నమూనాలను తెలరోగులడయాగ్నస్టిక్స్ కు పంపించే సమయంలో రక్త నమూనాలను సరైన మోతాదులో తీసుకొని పంపించాలని, రోగుల నుండి వివరాలు సేకరించి రిజిస్టర్ లో, ఆన్లైన్ డాటా ఎంట్రీ నమోదు చేయాలని, మొబైల్ నెంబర్ తీసుకోవాలని,



బార్కోడ్ ను నమోదు చేయాలని, బార్కోడింగ్ను సక్రమంగా నమోదు చేసి టీ హబ్ కు పంపినచో సాయంత్రం వరకు రోగికి, వైద్యునికి వాట్సప్ ద్వారా వివరాలు అందుతాయని, వైద్యుడు రాసిన పరీక్షలు మాత్రమే రాయాలని దీనివల్ల రోగికి ఎలాంటి అవసరం ఉన్నదో తెలుస్తుందని, బయో వేస్టేజ్, పదార్థాలను సక్రమంగా డిస్పోజ్ చేయాలని, రాపిడ్ డయాగ్నొస్టిక్ కిట్టులను అందుబాటులో ఉంచుకోవాలని, మలేరియా, డెంగ్యూ , గర్భవతి, పరీక్షలకు సంబంధించిన కిట్టులను ల్యాబ్ టెక్నీషియన్లు అందుబాటులో ఉంచుకోవాలని, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల వివరములను తెలుసుకోవాలని, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆస్పత్రి ప్రాణంగాంలోని తమ ల్యాబ్ రూమ్ లో



అందుబాటులో ఉన్న పరీక్షల వివరములను గోడపైన అతికించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గర్భవతులకు పరీక్షలు, సికిల్ సెల్, రక్త నమూనాలు, మలేరియా, డెంగ్యూ చికెన్, గునియా ఫైలేరియా, క్షయ నియంత్రణలో భాగంగా చేయవలసిన పరీక్షల గురించి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, టీ హబ్ మేనేజర్ వెంకటేష్, సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, వెంకటేశ్వర్లు, నాందేవ్, శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేషన్ అల్లాడి శ్రీనివాస్, పద్మ మార్తా, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు

## కాంగ్రెస్ అభ్యర్థుల బిఫారాలు అందించిన డిసిసి అధ్యక్షురాలు, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

### పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి అజారుద్దీన్ సమక్షం లో జహీరాబాద్, నారాయణ్ ఖేడ్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అభ్యర్థుల బిఫారాలు అందించిన డిసిసి అధ్యక్షురాలు, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



జహీరాబాద్ నారాయణ్ ఖేడ్ మున్సిపాలిటీ లలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులకు సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి బిఫారాలు అందజేశారు. అభ్యర్థులు తమ బిఫారాలు సమర్పించేందుకు మంగళవారం చివరి రోజు కావడంతో సోమవారం కాంగ్రెస్ అభ్యర్థులకు బిఫారాలు పంపిణీ చేశారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి అజారుద్దీన్ సమక్షం లో నిర్మలా జగ్గారెడ్డి నారాయణ్ ఖేడ్ , జహీరాబాద్ మున్సిపాలిటీ బిఫారాలు అందజేశారు. నారాయణ్ ఖేడ్ మున్సిపాలిటీ కి సంబంధించిన బిఫారాలను ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, జహీరాబాద్ ఎంపి సురేష్ శెట్కార్ లకు డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి అందజేశారు. జహీరాబాద్ బి ఫారాలను నియోజవర్గ ఇంచార్జ్ చంద్రశేఖర్, సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి లకు ఆమె అందించారు.

## వినతి పత్రాల స్వీకారణ




ఎర్రగడ్డ డివిజన్ పరిధి లోని హిమకిర్తి అపార్ట్మెంట్.. కళ్యాణ్ నగర్ వెంచర్-3 లో ఏర్పాటు చేసిన వినతి పత్రాల స్వీకారణ కార్యక్రమంలో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ఎమ్మెల్యే గారిని స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ మాట్లాడుతూ..ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలనే ఉద్దేశంతో వినతి పత్రాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు..ప్రజలు ప్రత్యేక్షంగా వివరించి లిఖిత పూర్వకంగా అందజేసిన ప్రతి వినతి పత్రాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి దశలవారీగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి తమ ప్రాధాన్యత ఎప్పుడూ ప్రజల సంక్షేమమేనని స్పష్టం చేశారు..ప్రజల సహకారంతో ఎర్రగడ్డ డివిజన్ మరియు కళ్యాణ్ నగర్ ప్రాంతాలను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు.. కార్యకర్తలు..స్థానిక ప్రజలు.. మహిళలు.. తదితరులు పాల్గొన్నారు..

## మల్లెమోని గూడను అన్ని విధాల అభివృద్ధి చేస్తా

### కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఆరిఫ్ అలీ



వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలోని రెండో వార్డు మల్లెమోని గూడలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇంటింటి ప్రచారం కొనసాగింది.
అనంతరం కాంగ్రెస్ పార్టీ నుండి బలపరిచిన అభ్యర్థి ఆరిఫ్ పటేల్ మాట్లాడుతూ... కాలనీలో సైడ్ డ్రైనేజీలు , ఐమాక్స్ లైట్లు, ఇల్లు లేని నిరుపేదలకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గత ఐదు సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని, గ్రామ పంచాయతీ ఉన్నప్పుడు అభివృద్ధి ఏ విధంగా కుంటుపడిందో మున్సిపల్ ఏర్పడిన తర్వాత కూడా అదే విధంగా బిఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని తీవ్రస్థాయిలో ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాకు అభ్యర్థిగా అవకాశం కల్పించింది కనుక ఈసారి ఎన్నికలలో నాకు చేయూత అందించి నన్ను భారీ మెజారిటీతో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామంలో అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ మౌలానా, అజ్మీర్ ,ఇఫ్తా కార్ అలీ, ఆరిఫ్ , ఆసిఫ్, ఆఫీజ్ , మహబూబ్ అలీ,సిరాజ్, ఖలీల్, నవాజ్, రియాజ్, మై బెల్లి , సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం ఫిబ్రవరి 3, 2026

## 15న శ్రీ మహా శివరాత్రి జాగారణ

▪ జాగారణ సేవా సమితి అధ్యక్షుడు మాడిశెట్టి సదానంద గుప్తా



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 2**
శ్రీ మహా శివరాత్రి జాగారణ సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన రహీంపుర ప్లే గ్రౌండ్స్ లో శ్రీ మహా శివరాత్రి జాగారణ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సేవా సమితి అధ్యక్షుడు మాడిశెట్టి సదానంద్ గుప్త తెలిపారు. గత 15 సంవత్సరాలుగా జాగారణ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహా శివరాత్రి జాగారణ ఆహ్వాన పత్రికను సోమవారం శ్రీ శంకర్ హనుమాన్ జీ దేవాలయలయంలో మంగళహాట్ డివిజన్ కార్పొరేటర్ శశికళ కృష్ణ పరమేశ్వరి సింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శశికళ కృష్ణ మాట్లాడుతూ మాడిశెట్టి సదానందం గుప్తా 15 సంవత్సరాలుగా జాగారణ వేడుకలు విజయవంతంగా నిర్వహిస్తూ భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ పరమేశ్వరి సింగ్, జాగారణ సేవా సమితి అధ్యక్షుడు మాడిశెట్టి సదానందం గుప్తా, ప్రధానకార్యదర్శి ఎస్. రాజన్ కుమార్, పి.రంజిత్ కుమార్, డి.రాజేందర్ సింగ్, డి.శైలేందర్ సింగ్, గోపాల్ సింగ్, యాద శ్రీనివాస్ గుప్తా, జి.గోపాల్ సింగ్, ప్రదీప్ కుమార్, సురేందర్సింగ్, భాగ్య సింగ్, నవీన్ కుమార్, పాండు, సందీప్ గుప్తా, నితిన్ రాజ్, గోవింద్ గుప్తా, మహేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## హనీఫ్ న్యూ క్వాలిటీ ట్రేడర్స్

▪ ప్రొప్రైటర్ హసన్ అలీ బేగ్ అండ్ బ్రదర్స్



**భారతీయ వెలుగు వరంగల్, ఫిబ్రవరి 2**
ఆర్డర్స్ పై డోర్స్ ఢ అన్ని రకాల చెక్క వస్తువులు తయారు చేయబడును ఎస్.బి.ఐ.బ్యాంక్ ప్రక్కన,ఇసుక అడ్డ,అండర్ బ్రిడ్జి రోడ్,వరంగల్ మావద్ద పాత దర్వాజులు, కిటికీలు, గేట్లు,సోఫాలు,వెంటిలేటర్స్,అన్నిరకములైన చెక్క ఫర్నీచర్స్ కొనబడును అమ్మబడునని, సంప్రదించవలసిన నెంబర్:9652403358 ఈ నెంబర్ కి కాల్ చేయగలరని ప్రొప్రైటర్ హసన్ అలీ బేగ్ అండ్ బ్రదర్స్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతుని కుంటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 2**
ధర్మసాగర్ మండలం మల్లక్ పల్లి గ్రామానికి చెందిన తాటికాయల ఇస్తారి(90) మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి నివాసానికి చేరుకుని పార్థిహదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక సర్పంచ్ గిన్నారపు లత, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో పెన్షనర్ల కు నిరాశాజనకం

▪ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్(ఎస్ జి పి ఎ టి)

**భారతీయ వెలుగ ఎచీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 2**
ఫిబ్రవరి మొదటి తారీకున లోక్ సభ లో ప్రవేశ పెట్టబడిన కేంద్ర బడ్జెట్ పెన్షనర్లకు,.సీనియర్ సిటిజన్స్ కు చాలా నిరాశాజనికం గా ఉందని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు ఎ. రాజేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శి ఎం వి నర్సింగ రావు, అదనపు ప్రధాన కార్యదర్శి వి. రామమనోహర్, ఆర్థిక కార్యదర్శి బి. నర్సయ్య సంయుక్త ప్రకటనలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆకాశాన్నంటిన ప్రస్తుత నిత్యావసర వస్తువుల ధరలతో, ఆసుపత్రుల ఖర్చులతో పెన్షనర్లు, వయోధికులు తీవ్రమైన ఇబ్బందులతో సతమత మవుతున్నారని, వారికి కనీసం ఆదాయపు పన్ను లో కొన్ని రాయితీలు, అరవయ్యేళ్ల వయసు దాటిన వృద్ధులకు సంక్షేమ పథకం ఏదైనా ప్రకటిస్తారని ఎంతో ఆశించామని కానీ, ఆర్థిక శాఖా మంత్రి ప్రతిపాదించిన బడ్జెట్ లో పెన్షనర్ల ప్రస్తావనే లేదని విచారం వ్యక్త పరచారు. ఇప్పటికయినా ప్రభుత్వం తన బాధ్యత గుర్తించి తగు చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

## వైకాపా గుర్తింపు రద్ద చేయాల్సిందే ఎన్నికల సంఘానికి లేఖ రాస్తానన్న గంటా

**భారతీయ వెలుగు విశాఖపట్నం,ఫిబ్రవరి2**
భవిష్యత్ తరాలు ఆందోళన చెందేలా వైకాపా నేతలు వ్యవహరిస్తున్నారని టిడిపి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శించారు. ఆ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రులు అంబటి రాంబాబు అసభ్య వ్యాఖ్యల నేపథ్యంలో విశాఖలో గంటా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్తో పాటు వైకాపా నేతలు అంబటి రాంబాబు, కొడాలి నాని, పేర్ని నాని, జోగి రమేష్, రోజా చేసిన మురికి వ్యాఖ్యల వీడియోలను ఆయన ప్రదర్శించారు. నాలుగు సార్లు సీఎంగా ఉన్న చంద్రబాబును ఉద్దేశించి ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజల్లో ఆగ్రహం ఉంటుందని గంటా శ్రీనివాసరావు అన్నారు. వైకాపా హయాంలో ఆయన్ను విశాఖ ఎయిర్పోర్ట్లో ఘోరంగా అడ్డుకున్నారని చెప్పారు. ఉనికిని కాపాడుకునేందుకు ఆ పార్టీ యత్నిస్తోందని.. పైగా కులాలను ఆపాదిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే.. అసెంబ్లీలో వైఎస్ఆర్ సైతం క్షమాపణ చెప్పిన ఘటనలు చూశామన్నారు.

## కాకతీయుల వారసత్వ కట్టడాల పై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించాలి

▪ వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 2**
వరంగల్ లోని కాకతీయుల కాలంనాటి చారిత్రక కట్టడాల సంరక్షణ, అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలు చేపట్టాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు. ప్రధానంగా వరంగల్ జిల్లాలోని చారిత్రక కట్టడాలను నేషనల్ మిషన్ ఆన్ మాన్యుమెంట్స్ అండ్ యాంటిక్విటీస్ (ఎన్ ఎం ఎం ఏ) లేదా ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాల కింద అభివృద్ధి చేస్తున్నారా? గత మూడేళ్లుగా వాటికి కేటాయించిన నిధులు ఎంత? ఆక్రమణలు, నిర్మాణ నష్టం నివారించేందుకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి? అనే అంశాలపై లోక్సభలో సంస్కృతి శాఖ మంత్రిని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య వివరణ కోరారు. దీనికి సమాధానంగా కేంద్ర సంస్కృతి, పర్యాటక శాఖ మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పురావస్తు శాఖ (ఏ ఎస్ ఐ) ఆధ్వర్యంలో మొత్తం ఎనిమిది కేంద్ర పరిరక్షిత స్మారక కట్టడాలు ఉన్నాయని, వాటిలో వరంగల్ లోని వెయ్యి స్తంభాల ఆలయం, వరంగల్ కోట కూడా ఉన్నాయని తెలిపారు. జాతీయ సంరక్షణ విధానానికి అనుగుణంగా ఈ కట్టడాల పరిరక్షణ, సంరక్షణ పనులు నిరంతరం జరుగుతున్నాయని, ప్రస్తుతం ఇవి మంచి స్థితిలో ఉన్నాయని పేర్కొన్నారు.
తెలంగాణలో స్మారక కట్టడాల సంరక్షణకు 2022--23లో రూ.15.50 కోట్లు, 2023--24 లో రూ.14.38 కోట్లు, 2024--25లో రూ.6.80 కోట్లు కేటాయించగా రూ.6.77 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారు. హృదయ్ పథకం కింద వరంగల్ను వారసత్వ నగరంగా అభివృద్ధి చేయగా, 2018లో వెయ్యి స్తంభాల ఆలయం వద్ద టైల్ పార్కింగ్, లైటింగ్ సదుపాయాలు కల్పించారని,.2022లో వరంగల్ కోట ఉత్తర ద్వారం, కుష్ మహల్, స్వయంభూ ఆలయ సముదాయం, కీర్తి తోరణం వద్ద ఫసాడ్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయితే, వరంగల్ లోని స్మారక కట్టడాల కోసం ఎన్ఎంఎంఏ కింద ప్రత్యేక పథకాలు ఏవీ ప్రతిపాదించలేదని మంత్రి స్పష్టం చేశారు. ఆక్రమణల నివారణకు పురావస్తు శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ ఆర్కియాలజీ ఆధ్వర్యంలో షోకాజ్ నోటీసులు జారీ చేయడం, జిల్లా యంత్రాంగం, పోలీసులతో సమన్వయం చేసుకుని తొలగింపులు చేపట్టడం, వాచ్ అండ్ వార్డ్ సిబ్బంది, ప్రైవేట్ భద్రతా సిబ్బందిని నియమించడం, తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు.
ఈ సమాధానంపై స్పందించిన వరంగల్ పార్లమెంట్ ఎంపీ డా. కడియం కావ్య... ప్రస్తుతం జరుగుతున్న నిర్వహణ పనులను స్వాగతిస్తూనే, వరంగల్ స్మారక కట్టడాల కోసం ప్రత్యేక కేంద్ర పథకాలు లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. కాకతీయుల కాలంనాటి అమూల్య వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు కాపాడేందుకు, వరంగల్ పర్యాటకాభివృద్ధికి దోహదపడేందుకు కేంద్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాలని ఎంపీ కోరారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడిగా కామరాజు సతీష్ కుమార్ నియామకం

▪ పార్టీలకు అతీతంగా 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేయాల్సిందే
▪ కామరాజు సతీష్ కుమార్ డిమాండ్



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 2**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ యువత హక్కుల సాధనకు మరో కీలక అడుగు పడింది. జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడిగా కామరాజు సతీష్ కుమార్ను నియమిస్తూ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆదేశాలు జారీ చేశారు. ఈ నియామకాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా కామరాజు సతీష్ కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య కి, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కంచిగారి ప్రవీణ్ కుమార్, బీసీ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు అభిలాష్ గౌడ్ సహా తనకు అండగా నిలిచిన బీసీ మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.
బీసీ సమాజం ఎన్నో ఏళ్లుగా రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా తీవ్ర అన్యాయానికి గురవుతుందని ఆయన పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు పార్టీలకు అతీతంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ పోరాటంలో బీసీ యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని, గ్రామస్థాయి నుంచి గ్రేటర్ హైదరాబాద్ వరకూ సంఘటితంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. బీసీల హక్కుల సాధన, రాజకీయ భాగస్వామ్యం, సామాజిక న్యాయం లక్ష్యంగా జాతీయ బీసీ యువజన సంఘం చేపట్టే కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ల ఎంపికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

▪ జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్
▪ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని




**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 2**
మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎంపికలో ఎక్స్ ఆఫీషియో సభ్యులు ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిగా అమలులో ఉండాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే సమాచారం అందించాలని, పోలింగ్, లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను సక్రమంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్కు హనుమకొండ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్ పాల్గొన్నారు.

## దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక ఆర్య వైశ్యులు

▪ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 2**
దేశ ఆర్థిక వ్యవస్థకు ఆర్యవైశ్యులు వెన్నుముకగా నిలుస్తున్నారని తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. అఖిల భారత ఆర్య వైశ్య పారిశ్రామికవేత్తల ఫోరం( ఎ ఐ ఎ వి ఐ ఎఫ్ ) రజతోత్సవ వేడుకలను ఆదివారం రాత్రి నానక్ రామ్ గూడ, ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ లోని ప్రధాన్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు. ఎ ఐ ఎ వి ఐ ఎఫ్ అధ్యక్షులు రాంబాబు పబ్బిశెట్టి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బత్తుల, సంయుక్త కార్యదర్శి కాశి విశ్వనాథం చింత, ట్రెజరర్ విజయ ప్రసాద్ గుంపల్లి, కన్వీనర్ మంచి రాజశేఖర్, మీడియా చైర్మన్ ఎర్రం బాలకృష్ణ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. తొలుత జ్యోతి ప్రజ్వలన, వాసవి మాత పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రసంగిస్తూ దేశానికి స్వతంత్రం రాక ముందు నుంచి నేటి వరకు ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి మేమున్నామని ఆర్యవైశ్యులు అండగా నిలబడుతున్నారని అన్నారు. 2008-09 ప్రపంచ స్థాయిలో ద్రవ్యోల్బణం ఏర్పడినపుడు కేవలం భారతదేశం మాత్రమే పటిష్టంగా ఉందని, అందుకు 0 కారణం ఆర్యవైశ్యులు అని మంత్రి కొనియాడారు. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా ఆర్యవైశ్యులు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) ను వినియోగాన్ని ఉపయోగించుకుని వ్యాపార, వాణిజ్య రంగాలలో మరింత ముందుకు కొనసాగాలని శ్రీదర్ బాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, ఎ ఎం ఎల్ బొగ్గారాపు దయానంద్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన 50 స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## వరంగల్లో వెండి ఆభరణాల అపహరణ కేసు ఛేదన ఆటో డ్రైవర్ అరెస్ట్




**భారతీయ వెలుగు వరంగల్ ఫిబ్రవరి 2**
వరంగల్ జిల్లా పరిధిలోని ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన వెండి ఆభరణాల అపహరణ కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు.ఈ ఘటనకు సంబంధించి ఆటో డ్రైవర్ను అరెస్టు చేసి, అపహరించబడిన వెండి ఆభరణాలను పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే హైదరాబాదుకు చెందిన పంకజ్ యాదవ్ తన వర్కర్స్ అయిన విమల్ యాదవ్,ముఖేష్ సోనీలకు సుమారు ఐదు కిలోల వెండి ఆభరణాలను ఇచ్చి, వాటిని వరంగల్లో విక్రయించి రావాలని సూచించారు.వీరిద్దరూ తేదీ 29-01-2026న హనుమకొండకు చేరుకుని, అక్కడి నుంచి ఆటోలో వరంగల్కు ప్రయాణమయ్యారు.ప్రయాణ సమయంలో బ్యాగులో ఉన్న వెండి ఆభరణాల విషయమై వారు పరస్పరం మాట్లాడుకోవడాన్ని గమనించిన ఆటో డ్రైవర్, అదే రోజు రాత్రి సుమారు 1.00 గంటల సమయంలో వరంగల్లో ప్రయాణికులు ఆటో దిగిన వెంటనే వెండి ఆభరణాలు ఉన్న బ్యాగును ఆటోలోనే ఉంచుకుని అక్కడి నుంచి పరారయ్యాడు.ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహమ్మద్ అబ్దుల్ షుకూర్ ఆదేశాల మేరకు ఎస్సై తేజ, పోలీస్ కానిస్టేబుల్స్ కె. సురేష్,పి.దీపక్లతో కలిసి సంఘటన జరిగిన ప్రాంత పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజ్ను పరిశీలించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సంబంధిత ఆటోను గుర్తించి, అపహరించబడిన వెండి ఆభరణాలను పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో నిందితుడైన మెరుగు వెంకట్ (తండ్రి: నరసయ్య), నివాసం కాశిబుగ్గ, వరంగల్ను అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ఈ కేసును తక్కువ సమయంలోనే ఛేదించిన పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# వేసవి విడుదలలు తేలేదెప్పుడో!

కొత్త ఏడాది చిత్రసీమకు అదిరే ఆరంభం దక్కింది. ఎప్పుడూ లేని విధంగా ఈ సంక్రాంతికి ఏకంగా ఐదు చిత్రాలు ప్రేక్షకుల్ని పలకరించడం.. వాటిలో ఒకటీ అరామినహా మిగిలినవన్నీ హిట్టు మాట వినిపించడం తెలుగు చిత్ర పరిశ్రమకు నూతనోత్తేజాన్ని అందించింది. ఇప్పుడీ జోరు వేసవి సినిమాలతోనూ ఇలాగే కొనసాగాలన్నది అందరి ఆకాంక్ష. కానీ, వేసవి విడుదలల విషయంలో నిర్మాతల నుంచి ఇప్పటికీ సరైన స్పష్టత కనిపించకపోతుండటం సినీప్రియుల్ని గందరగోళానికి గురిచేస్తోంది. అసలు ఈ వేసవి బరిలో నిలిచే చిత్రాలేవన్నది ఆసక్తిరేకెత్తిస్తోంది.







నిజానికి ఓ నెల క్రితం వరకు వేసవి సీజన్ విషయంలో పక్కా ప్రణాళికతోనే కనిపించింది తెలుగు చిత్రసీమ. అగ్రతారలు చిరంజీవి 'విశ్వంభర'తో.. వెంకటేశ్ 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం.47'తో, పవన్ కల్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్'తో వేసవి బరిలో నిలవడం పక్కా అని భరోసా ఇవ్వడం.. రామ్‌చరణ్ 'పెద్ది', నాని 'ది ప్యారడైజ్', అడివి శేష్ 'డెకాయిట్', నిఖిల్ 'స్వయంభూ' లాంటి కీలక చిత్రాలన్నీ విడుదల తేదీలపై స్పష్టత ఇచ్చేయడం.. ఈ సమ్మర్ సినీ సందడి మామూలుగా ఉండదనిపించింది. కానీ, ఇప్పుడు వీటిలో చాలా చిత్రాలు వాయిదా పడనున్నట్లు ప్రచారం ఊపందుకోవడం మరోసారి టాలీవుడ్‌లో విడుదల తేదీల గందరగోళం మొదలైపోయింది. వీఎఫ్ఎక్స్ పనుల వల్ల ఆలస్యమవుతూ వచ్చిన 'విశ్వంభర' ఈ వేసవి బరి నుంచి పూర్తిగా తప్పుకుంది. దీన్ని జులైలో తెరపైకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చిరు ఇటీవలే స్పష్టత ఇచ్చేశారు. వెంకటేశ్ 'ఆదర్శ కుటుంబం..' చిత్రీకరణ ప్రారంభ దశలోనే ఉండటంతో ఈ సమ్మర్‌కి రావడం సాధ్యమేనా అనే సందేహాలు కనిపిస్తున్నాయి.

ప్రణాళిక ప్రకారం 'పెద్ది', 'ది ప్యారడైజ్' చిత్రాలు మార్చి నెలాఖరున ఒక్క రోజు వ్యవధిలో వరుసగా తెరపైకి రావాల్సి ఉంది. కానీ, ఈ రెండు సినిమాలు ఇంకా చిత్రీకరణ పూర్తి చేసుకోకపోవడం.. నిర్మాణానంతర పనులకి ఇంకా సమయం పట్టే అవకాశముండటం.. ఇవి మార్చికి రావడం కష్టమనే సంకేతాలు అందుతున్నాయి. ఒకవేళ ఇదే జరిగితే ఇవి మళ్లీ వేసవి బరిలోనే నిలుస్తాయా? లేక ద్వితీయార్ధానికి వెళ్లిపోతాయా? అన్నది ఆసక్తికరంగా మారుతుంది.

పవన్ 'ఉస్తాద్ భగత్ సింగ్' మార్చి 27న రావొచ్చనే ప్రచారం వినిపిస్తున్నప్పటికీ.. ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. ఒకవేళ ఉస్తాద్ కూడా రాకుంటే మార్చి వెలవెలబోయినట్లే.

**యువహీరోల దారెటు!**

**ఫిబ్రవరిలో రావాల్సిన నిఖిల్ పాన్ ఇండియా సినిమా 'స్వయం భూ' వాయిదా పడింది. ఇది ఏప్రిల్ 10న తెరపైకి రావొచ్చని తెలిసింది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుంది.**

అడివి శేష్ ముందుగా వేసుకున్న ప్రణాళిక



ప్రకారం ఈ వేసవిలో 'డెకాయిట్', 'జీ2' సినిమాలతో ప్రేక్షకుల్ని పలకరించాల్సి ఉంది. కానీ, ప్రస్తుతం మార్చిలో రావాల్సిన 'డెకాయిట్' ఏప్రిల్‌కు వెళ్లనుందని సమాచారం. అదే జరిగితే మే 1న రావాల్సిన 'జీ2' కూడా వెనక్కి వెళ్లిపోయే అవకాశముంది. త్వరలోనే ఈ రెండు విడుదల తేదీలపైనా స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది. కథానాయకుడు నాగచైతన్య పాన్ ఇండియా సినిమా 'వృషకర్మ' ప్రస్తుతం ముగింపు దశలో ఉంది. కానీ, విడుదలపై స్పష్టత లేదు. సాయిదుర్గా తేజ్ 'సంబరాల ఏటి గట్టు' సినిమా ప్రస్తుతం క్లైమాక్స్ చిత్రీకరణలో ఉంది. ఇది ఈ వేసవిలోనే వస్తుందా? లేదా? అన్నది ఇంకా తేలలేదు.

**వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు'గా ఈ వేసవిలోనే థియేటర్లలో సందడి చేయనున్నట్లు ప్రకటించారు. కానీ, విడుదల తేదీని ఇంకా వెల్లడించలేదు. త్వరలోనే దీనిపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది.**

అఖిల్ 'లెనిన్' చిత్రంతో మే 1న ప్రేక్షకుల్ని పలకరించనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు.







ఇదిప్పుడు ఆ తేదీ లక్ష్యంగానే చకచకా ముస్తాబవుతున్నట్లు తెలిసింది. గతేడాదిలా తెలుగు చిత్రసీమ ఈ వేసవిని కూడా వృథా చేసుకోకూడదంటే ఇప్పటికైనా ప్రణాళికతో వ్యవహరించాలి. ప్రస్తుతం వేసవి లక్ష్యంగా తమ చిత్రాల్ని ముస్తాబు చేస్తున్న నిర్మాతలంతా వీలైనంత త్వరగా విడుదల తేదీలపై స్పష్టత ఇవ్వాలి. దానివల్ల ఇప్పటికే సిద్ధమైన మిగిలిన చిన్న, మీడియం బడ్జెట్ చిత్రాలకీ ఎప్పుడు రావొచ్చనే విషయంలో ఓ స్పష్టత దొరుకుతుంది.



## కరణ్ నిర్మాణంలో హారర్ థ్రిల్లర్?

గతేడాది 'మెట్రో ఇన్ దినో' సినిమాతో ప్రేక్షకుల్ని అలరించాడు బాలీవుడ్ కథానాయకుడు ఆదిత్య రాయ్ కపూర్. ఇప్పుడాయన మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రముఖ దర్శకనిర్మాత కరణ్ జోహార్ ఓ సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌ను రూపొందిస్తున్నట్లు సమాచారం. ఇందులో హీరోగా ఆదిత్య రాయ్‌ను ఎంపిక చేశారట. "కరణ్ తన బ్యానర్ ధర్మప్రొడక్షన్స్ కోసం ఒక హారర్ థ్రిల్లర్‌ను ప్లాన్ చేస్తున్నాడు. ఆదిత్య రాయ్ ఇప్పటికే.. స్క్రిప్ట్ చదివి ఈ ప్రాజెక్టుకు ఓకే చెప్పేశాడు. మేలో సెట్స్‌పైకి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఇందులో ఆదిత్య సరసన ఓ అగ్ర కథానాయిక కనిపించనుంది. ఇప్పటికే ఆమెతో చర్చలు ప్రారంభమయ్యాయి. త్వరలో పూర్తి వివరాల్ని వెల్లడించనున్నార"ని కరణ్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆయన నిర్మాణంలో రూపొందిన 'చాంద్ మేరా దిల్' విడుదలకు సిద్ధంగా ఉంది.

## వెంటాడే 'హనీ'



"ప్రేక్షకులకు ఓ విభిన్నమైన అనుభూతిని పంచిచ్చే సినిమా 'హనీ'. కచ్చితంగా ఇది మౌత్ టాక్‌తో నిలబడే సినిమా అవుతుంది" అన్నారు హీరో నవీన్ చంద్ర. ఆయన.. దివ్య పిళ్లై జంటగా నటించిన ఈ చిత్రాన్ని కరుణ కుమార్ తెరకెక్కించారు. రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మించారు. ఈ సినిమా ఈనెల 6న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం హైదరాబాద్‌లో ఈ చిత్ర ట్రైలర్‌ని విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ.. "అందర్నీ వెంటాడే చిత్రమిది. ఆలోచన రేకెత్తించేలా ఉంటుంది. దీంట్లో ఓ చీకటి సమాజాన్ని చూపించాం" అన్నారు.

## అందమైన ప్రేమకథతో..

కథానాయకుడు సాయిదుర్గా తేజ్ ప్రస్తుతం 'సంబరాల ఏటి గట్టు' సినిమాతో సెట్స్‌పై తీరిక లేకుండా గడుపుతున్నారు. ప్రస్తుతం ఇది ముగింపు దశకు చేరుకుంది. ఈ చిత్రం పూర్తయిన వెంటనే కొద్ది నెలల గ్యాప్‌లోనే మరో కొత్త సినిమాని పట్టాలెక్కించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్వ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సినిమాతో హీరో ప్రభాస్ కజిన్



సిద్ధార్థ్ రాజ్‌కుమార్ దర్శకుడిగా పరిచయం కానున్నట్లు సమాచారం. ఇదొక అందమైన ప్రేమకథతో ముస్తాబు కానుందని.. దీంట్లో సాయితేజ్ లవర్‌బాయ్‌లా క్లాస్ లుక్‌లో కనిపించనున్నారని తెలిసింది. ఈ పాత్ర కోసం ఆయన పూర్తిగా బరువు తగ్గనున్నట్లు తెలుస్తోంది. దీన్ని రెండు ప్రముఖ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మించనున్నాయి.




## జాబిలి ప్రేమ మొదలైంది

విద్యార్థి జీవితం, ప్రేమ, కలలు.. లాంటి అంశాలతో యువతను ఆకట్టుకోవడానికి మరో సినిమా ముస్తాబవుతోంది. అదే 'హైకూ'. 'కోర్ట్' చిత్రంలో జాబిలిగా కనిపించి యువతను అలరించిన కథానాయిక శ్రీదేవి, ఏగన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. యువరాజ్ చిన్నసామి దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఈ సినిమా పోస్టర్లకు సినీప్రియుల నుంచి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ సినిమా చిత్రీకరణను ప్రారంభమైనట్లు తెలుపుతూ.. ఇన్‌స్టా వేదికగా ఫొటోలను పంచుకుంది చిత్రబృందం. "ఈరోజు 'హైకూ' ప్రేమ ప్రారంభమైంది. అద్భుతమైన తారాగాణం, కథతో మీ ముందుకు రాబోతున్నామ"నే వ్యాఖ్యను జోడించింది. రొమాంటిక్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో ఫెమినా జార్జ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. విజయ్ బుల్గానిన్ సంగీతమందిస్తున్నారు.

## అక్క తోపు హీరోయిన్.. చెల్లెలు మాత్రం అట్టర్ ప్లాప్.. 8 ఏళ్లలో ఒక్క బ్లాక్ బస్టర్..

సినీరంగంలో సోదరీసోదరులు చాలా మంది తెరంగేట్రం చేశారు. అందులో ఒకరిద్దరు మాత్రమే సక్సెస్ అయ్యారు. అక్కా చెల్లెల్లు, అన్నా తమ్ముల్లు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. కానీ అందులో కొందరు మాత్రమే వరుస సినిమాలతో సత్తా చాటారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ సైతం ఆ జాబితాలోకి చెందినవారే. బాలీవుడ్ ఇండస్ట్రీలో అక్క తోపు హీరోయిన్. స్టార్ హీరోలతో కలిసి నటించింది. అక్క బాటలోనే చెల్లెలు సైతం ఇండస్ట్రీలోకి తెరంగేట్రం చేసింది. కానీ ఆశించిన స్థాయిలో గుర్తింపు మాత్రం తెచ్చుకోలేకపోయింది. ఆమెవరో కాదు.. హీరోయిన్ షమితా శెట్టి.. బాలీవుడ్ బ్యూటీ శిల్పా శెట్టి చెల్లెలు. 1979 ఫిబ్రవరి 2న కర్ణాటకలోని మంగుళూరులో జన్మించింది.

అక్క శిల్పా శెట్టి మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టగా.. షమిత.. ప్రముఖ డిజైనర్ మనీష్ మల్హోత్రా దగ్గర ఇంటర్న్‌షిప్ చేసింది. అక్కడే మనీష్ మల్హోత్రా ఆమెకు సినిమాల్లోకి వెళ్లాలని సలహా ఇచ్చాడు. ఆ సలహా ఆమె జీవితంలో ఒక మలుపు తిరిగింది. 2000లో, షమితా శెట్టి యష్ చోప్రా బ్లాక్ బస్టర్ చిత్రం "మొహబ్బతే"తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్ వంటి దిగ్గజ నటులు నటించిన ఈ చిత్రం ఆ కాలంలో అతిపెద్ద హిట్లలో ఒకటి. షమిత అరంగేట్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఆమె స్టార్ హీరోయిన్ అవుతుందని అనుకున్నారు. కానీ అలా జరగలేదు. మొహబ్బతే తర్వాత పలు చిత్రాల్లో నటించింది. కానీ ఆ సినిమాలు హిట్ కాలేకపోయాయి. తెలుగులో పిలిస్తే పలుకుతా సినిమాతో మెప్పించింది. ఇక్కడ సైతం ఆమెకు నిరాశే ఎదురైంది. ఆ తర్వాత బుల్లితెరపై పలు రియాల్టీ షోలు చేసింది. 2009లో బిగ్ బాస్ 3లో పాల్గొంది. ఆ తర్వాత 2021లో బిగ్ బాస్ ఓటీటీలో అడుగుపెట్టింది. ఇప్పుడు షమిత సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం సందడి చేస్తుంది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తుంటుంది.



Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131